జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 290, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ గురువారం -20 - ఫిబ్రవరి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేయుటకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## భారత్ వద్ద చాలా డబ్బు ఉంది..

### అలాంటప్పుడు మనం ఎందుకు వారికి సాయం చేయాలి : డొనాల్డ్ ట్రంప్



భారత్‌లో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు మునుపటి బైడెన్ సర్కారు 21 మిలియన్ డాలర్లు కేటాయించడం, తాజాగా ట్రంప్ సర్కారు వాటిని నిలిపివేయడం ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. భారత్‌లో ఓటర్ల సంఖ్యను పెంచడానికి అమెరికా ప్రభుత్వం అందజేసే 21 మిలియన్ డాలర్లను ఇక నుంచి నిలిపివేస్తున్నట్టు ట్రంప్ యంత్రాంగంలో మిగతా..2లో

## ప్రచండ వేగంతో భూమి వైపు దూసుకు వస్తున్న గ్రహశకలం..

### ముప్పు రోజురోజుకూ పెరుగుతోందంటున్న నాసా



2లో

- హిరోషిమా బాంబుకు 500 రెట్లు ప్రభావం చూపే అవకాశం
- 2032 డిసెంబర్ 22 న భూమిని తాకొచ్చని నాసా అంచనా
- గాలిలో పేలిపోయినా పెను ప్రభావమే ఉంటుందని వివరణ

అంతరిక్షంలో ఓ భారీ గ్రహశకలం భూమివైపు దూసుకొస్తోందని నాసా శాస్త్రవేత్తలు వెల్లడించారు. 2023 డిసెంబర్ లోనే మిగతా..2లో

## త్వరలో పీఎం కిసాన్ 19వ విడత నిధుల విడుదల




- ఫిబ్రవరి 24న విడుదల కానున్న పీఎం కిసాన్ నిధులు
- రైతుల ఖాతాల్లో రూ.2 వేల చొప్పున నిధుల జమ
- 19వ విడతలో 9.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం

## నియోజకవర్గ పర్యటనల్లో ముందుగా కార్యకర్తలతో సమావేశం: నారా లోకేశ్ నిర్ణయం



వివరాలు 2లో..

- తిరుపతి పర్యటనలో కార్యకర్తలు, నేతలతో లోకేశ్ సమన్వయ సమావేశం
- ఉత్తమ పనితీరు కనబరిచిన కార్యకర్తలకు ప్రశంసా పత్రాలు అందజేత
- కార్యకర్తల సమస్యలు తెలుసుకుని, వారికి అండగా నిలబడాలని నేతలకు పిలుపు

అమరావతి : తెలుగుదేశం పార్టీ కోటి సభ్యత్వాలతో అతిపెద్ద కుటుంబంగా మారిన సందర్భంలో కార్యకర్తే అధినేత అని స్పష్టం చేసిన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్... తాను అన్న మాటలను ఆచరణలో పెట్టారు. కార్యకర్తే అధినేత అన్న మాటను శిరసావహిస్తూ... తన తిరుపతి నియోజకవర్గ పర్యటనలో ముందుగా పార్టీ కార్యకర్తలు, నేతలతో సమన్వయ సమావేశం నిర్వ హించారు. ఇకపై ఏ నియోజకవర్గ పర్యటనకు వెళ్లినా మొదట కార్యకర్తలతో

# ఏపీలోని మిర్చి రైతులను ఆదుకోండి..

### 50 శాతం నిష్పత్తిలో కాకుండా 100 శాతం నష్టాన్ని కేంద్రం భరించాలని విజ్ఞప్తి

- మిర్చి రైతుల కోసం కేంద్రమంత్రికి చంద్రబాబు లేఖ
- ఏపీలోని మిర్చి రైతులను ఆదుకోవాలంటూ మంత్రి శివరాజ్ సింగ్ కు లేఖ
- మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద వెంటనే మిర్చి పంటను కొనుగోలు చేయాలని విజ్ఞప్తి
- రైతులు అమ్ముకునే ధరకు, సాగు వ్యయానికి మధ్య పొంతన ఉండటం లేదని వ్యాఖ్య




అమరావతి : ఏపీలోని మిర్చి రైతులను ఆదుకోవాలంటూ సీఎం చంద్రబాబు నాయుడు కేంద్ర వ్యవసాయ శాఖమంత్రి శివరాజ్ సింగ్ కు లేఖ రాశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా రైతులను ఆదుకోవాలని కోరారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ ద్వారా రైతుల నుంచి వెంటనే మిర్చి పంటను కొనుగోలు చేయాలని అన్నారు. ఈ నెల 14న ఢిల్లీలో మిర్చి రైతుల పరిస్థితి, ధరల పతనంపై జరిగిన సమావేశం వివరాలను చంద్రబాబు లేఖలో పేర్కొన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలను కూడా సమర్పించినట్లు సీఎం గుర్తు చేశారు. గత పదేళ్లలో మిర్చి ఉత్పత్తి, ధరల వివరాలను కూడా లేఖలో తెలిపారు. ఈ మధ్య మిర్చి ధరలు బాగా పడిపోయాయని చంద్రబాబు పేర్కొన్నారు. సాధారణ మిర్చి క్వింటాల్ కు రూ. 11 వేలు, ప్రత్యేక వెరైటీ మిర్చి క్వింటాలు రూ. 13 వేలకు పడిపోయిందన్నారు. ఆ ధర గతంలో రూ. 20 వేలుగా ఉండేదన్నారు. విదేశాలకు మిర్చి ఎగుమతి తగ్గిపోవడం కూడా ఈ పరిస్థితికి ఒక కారణమని అన్నారు. మిర్చి ధరలు బాగా తగ్గిపోవడంతో రైతులకు ఆర్థిక కష్టాలు తప్పడం లేదన్నారు. రైతులు అమ్ముకునే ధరకు, సాగు వ్యయానికి మధ్య పొంతన ఉండటం లేదన్నారు. 50 శాతం నిష్పత్తిలో కాకుండా 100 శాతం నష్టాన్ని కేంద్రం భరించాలని విజ్ఞప్తి చేశారు. మార్కెట్ జోక్యం ద్వారా తగ్గిన ధరను భర్తీ చేసేలా చూడాలని కోరారు.

## ముడా కేసులో సిద్ధరామయ్యకు భారీ ఊరట.. ఎలాంటి ఆధారాలు లేవన్న లోకాయుక్త




న్యూఢిల్లీ : కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు భారీ ఊరట కలిగింది. మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (%వీఖణూా%) భూకుంభకోణంలో ఆయనకు అవినీతి నిరోధక సంస్థ లోకాయుక్త క్లీన్ చీట్ ఇచ్చింది. ముడా కేసులో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఆయన భార్యతో పాటు ఇతరులకు వ్యతిరేకంగా ఎలాంటి ఆధారాలు లభించలేదని లోకాయుక్త పోలీసులు ప్రకటించారు. ముడా భూముల కేటాయింపుల వివాదంలో కోట్లాది రూపాయల విలువైన భూములను తన భార్య పార్వతికి దక్కేలా మిగతా..2లో

# తెలంగాణా రాష్ట్ర ప్రాజెక్ట్ ల నిర్మాణాలకు క్లియరెన్స్ ఇవ్వండి

### ప్రాజెక్ట్ ల నిర్మాణాలకు 0% వడ్డీతో 50 ఏళ్ల వ్యవధితో కేంద్రం రుణాలు

- మెడిగడ్డ పై త్వరలోనే ఎన్.డి.ఎస్ నివేదిక
- నివేదిక అనంతరం తదుపరి చర్యలపై సిఫారసు
- తెలంగాణా రాష్ట్ర ప్రాజెక్ట్ ల నిర్మాణాలకు క్లియరెన్స్ ఇవ్వండి
- అంతర్ రాష్ట్ర నీటి వివాదాల పరిష్కారానికి కేంద్రం చొరవ చూపాలి
- పరిశీలనలో తెలంగాణ
- -మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి
- రాజస్థాన్ రాష్ట్రం ఉదయ్ పూర్ లో రెండో రోజు కొనసాగిన జాతీయ నీటిపారుదల శాఖా మంత్రుల సదస్సు
- కేంద్ర జలవనరుల శాఖామంత్రి సి.ఆర్.పాటిల్ తో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటి
- మంత్రి ఉత్తమ్ డిమాండ్స్ కు కేంద్ర మంత్రి సానుకూల స్పందన




హైదరాబాద్ : సీతారామ ప్రాజెక్టు కు నెల రోజుల్లో అనుమతులు క్లియర్ కానున్నట్లు రాష్ట్ర నీటిపారుదల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు రాజస్థాన్ లో మంగళవారం, బుధవారం జరుగుతున్న జాతీయ నీటిపారుదల శాఖా మంత్రుల సదస్సులో ఆయన పాల్గొన్నారు. రెండో రోజు సదస్సులో పాల్గొన్న మిగతా..2లో

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో అధికారులకు ఈటల వార్నింగ్




2లో

- నిబంధనలకు లోబడి పనిచేయాలంటూ సివిల్ సర్వెంట్లకు హితవు
- ప్రభుత్వంలోని పెద్దలు ఆదేశించారని రూల్స్ అతిక్రమించొద్దని సూచన
- ఆరెంజ్ బుక్ మెయింటెయిన్ చేస్తున్నామని హెచ్చరిక

## ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీపై టీడీపీ కీలక నిర్ణయం!




అమరావతి : ఏపీలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ నెల 27న పోలింగ్ జరగనుంది. అంటే.. మరో వారం రోజుల్లో ప్రచారానికి తెరపడనుంది. రాష్ట్రంలో ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతుండగా.. ఉభయ గోదావరి జిల్లాలు, ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీలో ఉన్నవారిలో ఇద్దరూ టీడీపీ నాయకులే కావడం గమనార్హం. ఉమ్మడి గుంటూరు, కృష్ణాజిల్లాల నుంచి మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పోటీ చేస్తున్నారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల నుంచి మిగతా..2లో

## చంద్రబాబుకు సెక్యూరిటీ కూడా లేకుండా చేస్తా: జగన్



2లో

- గుంటూరు మిర్చియార్డులో పర్యటించిన జగన్
- ఈసీ ఆదేశాలను లెక్కచేయని వైనం
- మళ్లీ వచ్చేది వైసీపీ అని ధీమా

# రాష్ట్రంలో త్వరలో ఉపఎన్నికలు, కాంగ్రెస్ ప్రభుత్వ గ్రాఫ్ పడిపోతోంది- కేసీఆర్

### పార్టీ పనైపోయిందని ప్రచారం చేసిన బీఆర్ఎస్ నేతలపై కేసీఆర్ ఫైర్

2లో

- బీఆర్ఎస్ పనైపోయిందని మనవాళ్లే ప్రచారం చేశారు: కేసీఆర్
- పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో కీలక నిర్ణయాల ప్రకటన
- ఘనంగా బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకల నిర్వహణ
- పార్టీ కమిటీలకు గులాబీ బాస్ ఆదేశం
- కమిటీల ఇంఛార్జిగా హరీష్‌రావు నియామకం
- ఏప్రిల్ 10 నుంచి బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం
- ఏప్రిల్ 27వ బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ
- డీలిమిటేషన్ తర్వాత మహిళలకు 53 సీట్లు కేటాయిస్తాం: కేసీఆర్
- తెలంగాణలో 10 స్థానాల్లో ఉప ఎన్నికలు ఖాయం: కేసీఆర్




హైదరాబాద్, : బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశాన్ని ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆసక్తికర వ్యాఖ్యలతో మొదలుట్టారు. పార్టీ పని అయిపోయిందంటూ వ్యతిరేక ప్రచారం చేసిన బీఆర్ఎస్ నేతలపైన ఆయన మండిపడ్డారు."ఎంపీ ఎన్నికల్లో పార్టీ ఓటమి చెందగానే పార్టీ పని అయిపోందని మన పార్టీ నేతలే ప్రచారం చేశారు. అందుకే 10 మంది ఎమ్మెల్యేలు నైరాశ్యంతో పార్టీ మారారు. ఇలాంటి ప్రచారం చేయడం సరైంది కాదు.

## ఢిల్లీ సీఎంగా ఆ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి.. రేసులో ఉన్నది వీళ్లే..




న్యూఢిల్లీ : ఢిల్లీ ముఖ్యమంత్రి పదవిని ఎవరు అధిష్ఠిస్తారన్న సస్పెన్స్ కొనసాగుతోంది. ఈ ఉత్కంఠకు మరి కాసేపట్లో తెరపడనుంది. బీజేపీ శాసన సభాపక్షం తమ నేతను నేడు ఎంపిక చేసుకోనుంది. రాత్రి 7 గంటలకు సమావేశం అనంతరం ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరన్నది ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ఇక రేపు సీఎం ప్రమాణ స్వీకారం ఉంటుందని సమచారం. అయితే, తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం.. ఢిల్లీ కొత్త సీఎం బనియా సామాజికవర్గానికి మిగతా..2లో

## భారత్ వద్ద చాలా డబ్బు ఉంది..

## అలాంటప్పుడు మనం ఎందుకు వారికి సాయం చేయాలి : డొనాల్డ్ ట్రంప్

మొదటి పేజి తరువాయి

కీలక పాత్ర పోషిస్తున్న మస్క్ నేతృత్వంలోని డోజ్ విభాగం ఇటీవలే ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ విషయంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా స్పందించారు. ఈ మేరకు డోజ్ శాఖ నిర్ణయాన్ని సమర్థించారు. ఫ్లోరిడాలోని తన నివాసమైన మార్ ఎ లాగోలో ట్రంప్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా నిధుల నిలిపివేత గురించి ప్రశ్నించగా.. భారత్ వద్ద చాలా డబ్బులు ఉన్నాయని.. అలాంటప్పుడు ఇండియాకు 21 మిలియన్ డాలర్ల సాయం ఎందుకు చేయాలంటూ ప్రశ్నించారు. తనకు భారత ప్రజలు, ప్రధాని పట్ల ఎంతో గౌరవం ఉందని చెప్పారు. 'భారత్‌కు 21 మిలియన్ డాలర్లు ఎందుకు ఇవ్వాలి..? వారివద్ద చాలా డబ్బు ఉంది. ప్రపంచంలోనే అత్యధికంగా పన్ను విధించే దేశాల్లో భారత్ ఒకటి. వారు విధించే సుంకాలు కూడా చాలా ఎక్కువ. సుంకాల విషయంలో అమెరికా ఎన్నడూ భారత్‌ను చేరుకోలేదు. కానీ, వారి ఓటర్ల సంఖ్యను పెంచేందుకు మాత్రం మనం 21 మిలియన్ డాలర్లు ఇవ్వాలా..? మరి మన దేశంలో ఓటర్ల పరిస్థితి ఏంటి..?' అంటూ ట్రంప్ ప్రశ్నించారు. ప్రభుత్వ వ్యవస్థలో సంస్కరణల కోసం టెస్లా బాస్ ఎలాన్ మస్క్ సారథ్యంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ (డోజ్)ను ట్రంప్ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో డోజ్ బాధ్యతలు చేపట్టిన మస్క్.. కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే అమెరికాలో పన్ను చెల్లింపుదారులు కట్టే సొమ్మును వివిధ దేశాల కోసం ఖర్చు పెడుతున్నారని, వాటన్నింటినీ నిలిపివేస్తున్నట్లు ఇటీవల మస్క్ ప్రకటించిన విషయం తెలిసిందే. భారత్‌లో ఓటింగ్ శాతం పెంచడానికి అందజేస్తోన్న 21 మిలియన్ డాలర్ల (రూ.187 కోట్లు)తో పాటు బంగ్లాదేశ్‌లో రాజకీయ స్థిరత్వాన్ని బలోపేతం చేయడానికి కేటాయించిన రూ.215 కోట్లుతోపాటు పాకిస్థాన్, నేపాల్ సహా పలుదేశాలకు కేటాయించిన సాయాన్ని డోజ్ శాఖ రద్దు చేసింది.

## ప్రచండ వేగంతో భూమి వైపు దూసుకు వస్తున్న గ్రహశకలం..

## ముప్పు రోజురోజుకూ పెరుగుతోందంటున్న నాసా

మొదటి పేజి తరువాయి

ఈ గ్రహ శకలాన్ని గుర్తించామని, దీనిని 2024 వైఆర్4 గా వ్యవహరిస్తున్నామని చెప్పారు. ఈ గ్రహశకలం భూమిని తాకే అవకాశం కేవలం 1 శాతమే ఉందని తొలుత అంచనా వేసిన శాస్త్రవేత్తలు.. తాజాగా ఈ ముప్పు రోజురోజుకూ పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. దాదాపు 40 మీటర్ల నుంచి 90 మీటర్ల పరిమాణంలో ఉన్న ఈ ఆస్టరాయిడ్ 2032 డిసెంబర్ 22 న భూమిని తాకొచ్చని చెబుతున్నారు. ఈ ఏడాది జనవరి 29న మరోసారి 2024 వైఆర్ 4 కదలికలను పరిశీలించగా భూమిని తాకే ప్రమాదం కేవలం 1 శాతం ఉందని తేలిందన్నారు. అయితే, ఈ నెలలో జరిపిన పరిశోధనలో ఈ ముప్పు 3.2 శాతానికి పెరిగిందని తెలిపారు. భారీ పరిమాణంలో ఉన్న ఈ గ్రహశకలం దాదాపు గంటకు 40 వేల మైళ్ల వేగంతో భూమి వైపు దూసుకు వస్తోందని నాసా శాస్త్రవేత్తలు తెలిపారు. ఒకవేళ ఈ గ్రహశకలం భూమిని ఢీ కొట్టకపోయినా, వాతావరణంలోకి ప్రవేశించిన తర్వాత పేలిపోయినా కూడా ప్రభావం భారీగానే ఉంటుందని చెప్పారు. హిరోషిమాపై వేసిన అణుబాంబుతో పోలిస్తే 500 రెట్లు అధిక ప్రభావం ఉంటుందని అంచనా వేశారు. గ్రహ శకలం మార్గాన్ని పరిశీలించగా.. ఇది నేరుగా పసిఫిక్ సముద్రంలో లేదా నార్తరన్ సౌత్ అమెరికా, అట్లాంటిక్ సముద్రం, ఆఫ్రికా, అరేబియన్ సముద్రం, దక్షిణాసియాలాలో ఏదో ఒకచోట పడుతుందని గుర్తించినట్లు నాసా శాస్త్రవేత్తలు తెలిపారు. ఇక ఈ 2024 వైఆర్ 4 గ్రహశకలం భూమిని తాకే ముప్పు ప్రస్తుతానికి 2.8 శాతం ఉందని యురోపియన్ స్పేస్ ఏజెన్సీ వెల్లడించింది. ఈ గ్రహశకలం భూమిని తాకుతుందా లేక గాలిలోనే పేలిపోతుందా అనే విషయంపై స్పష్టత లేదని నాసా శాస్త్రవేత్తలు తెలిపారు. అవసరమైతే గ్రహశకలాన్ని అడ్డుకుని మధ్యలోనే పేల్చివేసేందుకు తగిన సమయం ఉందని చెప్పారు. 2022 లో నాసా అభివృద్ధి చేసిన డిమాన్ స్ట్రేటెడ్ ఆస్టరాయిడ్ డిఫ్లెక్షన్ టెక్నాలజీ (డార్ట్) తో ఈ గ్రహశకలాన్ని దారి మళ్లించవచ్చని కూడా పేర్కొన్నారు.

## త్వరలో పీఎం కిసాన్ 19వ విడత నిధుల విడుదల

రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. అన్నదాతలకు పెట్టుబడి సాయం కింద అందించే పీఎం కిసాన్ పథకం 19వ విడత నిధుల విడుదలకు కేంద్ర ప్రభుత్వం తేదీలను ఖరారు చేసింది. ఫిబ్రవరి 24న రూ.2 వేల చొప్పున రైతుల ఖాతాల్లో జమ కానున్నాయి. బీహార్‌లోని భాగల్పూర్‌లో జరిగే కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిధులను విడుదల చేయనున్నారు. 19వ విడతలో 9.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం కలగనున్నట్లు అధికారులు వెల్లడించారు. పీఎం కిసాన్ నిధులు అందుకోవాలంటే అర్హులైన రైతులు ఎన్‌పీసీఐ, ఆధార్‌తో అనుసంధానించిన బ్యాంకు ఖాతాను కలిగి ఉండాలి. ఈ-కేవైసీ చేసి ఉండాలి. పీఎం కిసాన్ పథకానికి సంబంధించి స్టేటస్ తెలుసుకోవడానికి లేదా పీఎం కిసాన్ జాబితాలో పేరు ఉందో లేదో చూడడానికి పీఎం కిసాన్ ప్రభుత్వ వెబ్ సైట్‌లోకి వెళ్లి తనిఖీ చేసుకోవాలి. రిజిస్టర్డ్ మొబైల్ లేదా ఆధార్ నెంబర్‌ను ఎంటర్ చేసి వివరాలు పొందవచ్చు. పీఎం కిసాన్ మొబైల్ యాప్ కూడా అందుబాటులో ఉంటుంది.

## ముడా కేసులో సిద్ధరామయ్యకు భారీ ఊరట..

## ఎలాంటి ఆధారాలు లేవన్న లోకాయుక్త

మొదటి పేజి తరువాయి

సీఎం సిద్ధరామయ్య కుట్ర చేశారంటూ సమాచార హక్కు చట్టం కార్యకర్తలు టీజే అబ్రహం, ఎస్పీ ప్రదీప్, స్నేహమయి కృష్ణ ఆరోపించిన విషయం తెలిసిందే. ఈ ఆరోపణలపై గవర్నర్ విచారణకు అనుమతించారు. సామాజిక కార్యకర్తల వినతి మేరకు రాష్ట్ర గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్.. సీఎం సిద్ధరామయ్యపై విచారణకు అనుమతి ఇవ్వడం రాజకీయాల్లో సంచలనం సృష్టించింది. సీఎం సిద్ధరామయ్య భార్య పార్వతికి మైసూర్‌లోని కేసరే గ్రామంలో మూడెకరాల భూమి ఉంది. ఆ భూమిని ఆమెకు సోదరుడు మల్లికార్జున్ గిఫ్ట్‌గా ఇచ్చారు. ఆ భూమిని అభివృద్ధి చేసేందుకు ముడా స్వాధీనం చేసుకుంది. పరిహారం కింద 2021లో పార్వతికి దక్షిణ మైసూర్‌లో కీలకమైన విజయనగర్‌లో 38,238 చదరపు అడుగుల ప్లాట్లను ప్రభుత్వం కేటాయించింది. పరిహారం కింద ఇచ్చిన ప్లాట్ల మార్కెట్ విలువ కేసరేలో స్వాధీనం చేసుకున్న భూమి విలువకంటే ఎక్కువగా ఉంటుందని బీజేపీ ఆరోపించింది. భూ కేటాయింపుల్లో దాదాపు రూ.45కోట్ల వరకు ప్రభుత్వానికి నష్టం కలిగించినట్లుగా ఆరోపణలున్నాయి. ఈ కుంభకోణంలో సీఎం సిద్ధరామయ్య, ఆయన భార్య, కుమారుడు ఎస్ యతీంద్రతో సహా పలువురు సీనియర్ ముడా అధికారులు అక్రమాలకు పాల్పడినట్లుగా ఆరోపణలు వచ్చాయి.

## ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీపై టీడీపీ కీలక నిర్ణయం!

మొదటి పేజి తరువాయి

పేరాబత్తుల రాజశేఖర్ బరిలో ఉన్నారు. వీరిద్దరూకూడా టీడీపీ నాయకులే కావడంతో కూటమి పార్టీలైన.. బీజేపీ, జనసేనల మద్దతును కూడగడుతున్నారు. కొన్ని కొన్ని చోట్ల నాయకులు కలిసిరాకపోవడంతో అధినాయకులే వారిని లైన్‌లో పెడుతున్నారు. దీంతో ప్రస్తుతం ఈ ఇద్దరి ప్రచారం పుంజుకుంది. %ూశ్రీంశీ =ముఀ% - యనమలకు పట్టు చిక్కలేదు.. రాజా పట్టు వీడలేదు.. తునిలో హైడ్రామా ఇక, కీలకమైన మరో ఎమ్మెల్సీ ఎన్నిక.. ఉత్తరాంధ్రకు చెందిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీస్థానం. ఇక్కడ పార్టీలకు అతీతంగా అభ్యర్థులు బరిలో ఉన్నారు. వీరిలో పాకలపాటి రఘువర్మకు టీడీపీ తాజాగా మద్దతు ప్రకటించింది. ఈ ఎన్నికలో టీడీపీ ఎవరికి మద్దతు ఇవ్వాలన్న అంశం ఇటీవల చర్చకు వచ్చింది. దీంతో ఈ విషయంతేల్చేందుకు చంద్రబాబు విశాఖ ఎంపీ.. శ్రీభరత్ నేతృత్వంలోకమిటీని వేశారు. ఆయన అన్ని కోణాల్లోనూ పరిశీలించి, అందరి అభిప్రాయాలు తీసుకున్నారు. ఈ క్రమంలో పాకలపాటి రఘువర్మకు టీడీపీ మద్దతు ప్రకటిస్తే బాగుంటుందన్న సూచనలు వచ్చాయి. ఈ నేపథ్యంలో తాజాగా చంద్రబాబు ఈ విషయంపై ప్రకటన చేశారు. పాకలపాటికి మద్దతు ఇస్తున్నట్టు తెలిపారు. ఓటు హక్కు ఉన్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు అందరూ పాకలపాటికి దన్నుగా నిలవాలని ఆయనను గెలిపించాలని పార్టీ కార్యాలయం ఓప్రకటన విడుదల చేసింది. అదేవిధంగా ఎంపీ శ్రీభరత్ సైతం పాకలపాటిని గెలిపించాలని పార్టీ తరపున పిలుపునిచ్చారు.

## ఢిల్లీ సీఎంగా ఆ సామాజిక

## వర్గానికి చెందిన వ్యక్తి.. రేసులో ఉన్నది వీళ్లే..

మొదటి పేజి తరువాయి



చెందిన వ్యక్తి కావొచ్చని సంబంధిత వర్గాలు తెలిపాయి. రాజధానిలో ప్రభుత్వాన్ని నడిపించేందుకు బనియా సామాజికవర్గానికి చెందిన నేతను పార్టీ ఎన్నుకునే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ఇదే నిజమైతే సీఎం పదవికి పోటీ పడుతున్న వారిలో బనియా సామాజికవర్గానికి చెందిన విజేందర్ గుప్తా , రేఖా గుప్తా , జితేందర్ మహాజన్ ముందు వరుసలో ఉన్నారు. విజేందర్ గుప్తా.. బీజేపీ సీనియర్ నాయకుడు. పార్టీ ఢిల్లీ విభాగానికి అధ్యక్షుడిగా పనిచేసిన అనుభవం. ప్రస్తుతం రోహిణి స్థానంలో గెలుపొందారు. ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ ఆధిపత్యం ఉన్నప్పటికీ 2015, 2020 రెండుసార్లు విజయం సాధించారు. అంతేకాదు ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడిగా కూడా పనిచేశారు. ఆయన అనుభవం, స్థితిస్థాపకతతో పార్టీ నాయకత్వ వ్యూహంలో కీలక వ్యక్తిగా ఉన్నారు. రేఖా గుప్తా.. ఇక షాలిమార్ బాగ్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన బనియా సామాజిక వర్గానికి చెందిన నాయకురాలు రేఖా గుప్తా కూడా సీఎం రేసులో ఉన్నారు. ఢిల్లీ మేయర్‌గా పనిచేసిన రేఖా గుప్తా పేరు కూడా పార్టీ వర్గాల్లో ఎక్కువగా వినపడుతున్నది. ప్రస్తుత బీజేపీలో ఎవరూ మహిళా సీఎం లేకపోవటం ఆమెకు కలిసివచ్చే అంశమని చెబుతున్నారు. జితేంద్ర మహాజన్.. ఆర్ఎస్ఎస్‌తో బలమైన సంబంధాలు ఉన్న బనియా సామాజిక వర్గానికి చెందిన జితేంద్ర మహాజన్ పేరు కూడా తెరపైకి వచ్చింది. రోహ్‌తాస్ నగర్ అసెంబ్లీ సెగ్మెంట్ నుంచి మూడోసారి ఆయన విజయం సాధించారు. జాతీయ నాయకులతో కూడా అత్యంత సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నారు.

# తెలంగాణా రాష్ట్ర ప్రాజెక్ట్ ల నిర్మాణాలకు క్లియరెన్స్ ఇవ్వండి

మొదటి పేజి తరువాయి



అనంతరం ఆయన కేంద్ర జలవనరుల శాఖామంత్రి సి.ఆర్.పాటిల్ ,ఆ శాఖా కార్యదర్శి దేబాశ్రీ ముఖర్జీ తో భేటి అయ్యారు ఈ సందర్భంగా రాష్ట్ర నీటిపారుదల శాఖా ఎదుర్కొంటున్న అంతర్ రాష్ట్ర వివాదాలను సత్వరమే పరిష్కరించాలని ఆయన కోరారు తెలంగాణా రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన ప్రాజెక్ట్ లన్నింటికీ క్లియరెన్స్ ఇవ్వాలని ఆయన కోరారు అంతే గాకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన ప్రాజెక్ట్ లకు 0%వడ్డీతో 50 సంవత్సరాల వేసులు బాటుతో రుణాలు అందించే అంశాన్ని కేంద్రం పరిశీలనలో ఉందని ఆయన తెలిపారు అంతే గాకుండా మెడిగడ్డ పై ఎన్.డి.ఎస్.ఏ నివేదికను నెలాఖరులోగా అందించి తదుపరి చర్యలకు సిఫారసు చేసేందుకు కేంద్రం సన్నద్ధమౌతుందన్నారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీశైలం జలాశయం బ్యాక్‌వాటర్ మరియు నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడి కాలువ నుంచి రబీ సీజన్‌లో అధిక నీటిని అక్రమంగా వాడుకుంటుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. నాగార్జునసాగర్ ఆయకట్టు ప్రాంతాలకు చెందిన పూర్వ నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో రబీ పంటను కాపాడేందుకు తక్షణమే కేంద్ర ప్రభుత్వ జోక్యం అవసరమని ఆయన పేర్కొన్నారు. దీనికి ప్రతిస్పందనగా, కేంద్ర మంత్రి పాటిల్, నీటి పంపిణీ సమానంగా ఉండేలా, అనధికారిక నీటి వాడకాన్ని నిరోధించే చర్యలు తక్షణమే తీసుకుంటామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో వివాదాలను నివారించడానికి, పారదర్శకతను మెరుగుపరచడానికి శ్రీశైలం మరియు నాగార్జునసాగర్ ఆనకట్టల్లో, అలాగే కృష్ణానదిపై మొత్తం 35 ప్రాంతాల్లో టెలిమెట్రీ వ్యవస్థలను అమలు చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. ఈ వ్యవస్థలు నీటి వినియోగాన్ని రియల్-టైమ్‌లో గమనించేందుకు, కేటాయించిన వాటాను పాటించేలా చేయడంలో ఉపయోగపడతాయన్నారు. దీనిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, నీటి మానిటరింగ్ మెరుగుపర్చే వ్యవస్థల ప్రాముఖ్యతను అంగీకరించారు. అనుమతులు త్వరగా మంజూరు చేయడం, నిధులు అందుబాటులో ఉండేలా చేయడం అవసరమని పేర్కొంటూ.. పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ (పిఆర్ఎల్ఐఎస్), సీతారామ సాగర్ ప్రాజెక్ట్, సమ్మక్క సాగర్ ప్రాజెక్ట్‌లకు నిధులు మంజూరు చేయాలని ఆయన కేంద్రాన్ని కోరారు. పిఆర్ఎల్ఐఎస్‌ను జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి పూర్తి నిధులు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దీనిపై స్పందించిన కార్యదర్శి ముఖర్జీ, తెలంగాణలోని సాగునీటి ప్రాజెక్టులకు కేంద్రం నుండి సున్నా శాతం వడ్డీతో 50 ఏళ్ల రుణ విరామంతో నిధుల అవకాశాలను పరిశీలిస్తామని తెలిపారు. సీతారామ సాగర్ ప్రాజెక్ట్‌కు కావాల్సిన అనుమతులను ఒక నెలలోగా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

మూసీ నది పునరుద్ధరణకు కేంద్ర సహాయం కోరిన మంత్రి ఉత్తమ్‌లి

మూసీ నది శుద్ధి, పునరుద్ధరణ, అలాగే గోదావరి-మూసీ లింక్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహాయం చేయాలని మంత్రి ఉత్తమ్ కోరారు. ఈ ప్రాజెక్టుల ప్రాముఖ్యతను గుర్తించిన కేంద్ర మంత్రి, తెలంగాణ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

మెదిగడ్డ ప్రాజెక్ట్‌పై నెలాఖరులోపు ఎన్‌డిఎస్‌ఏ నివేదికలి

కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ కింద నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డిఎస్‌ఏ) నిర్వహిస్తున్న మెదిగడ్డ ప్రాజెక్ట్ పతనంపై విచారణ ఒక సంవత్సరంగా కొనసాగుతుందని, తక్షణమే నివేదికను విడుదల చేసి, తదుపరి చర్యల కోసం సిఫార్సులు అందించాలని మంత్రి ఉత్తమ్ డిమాండ్ చేశారు. దీనిపై స్పందించిన కేంద్ర మంత్రి పాటిల్, నివేదికను నెలాఖరులోగా అందిస్తామని హామీ ఇచ్చారు.

ఎన్ఎస్‌పీ, శ్రీశైలం ఆనకట్టల మరమ్మతులకు డిఆర్‌ఐపీ నిధుల వినియోగంలి కేంద్రం సూచించిన విధంగా, వరల్డ్ బ్యాంక్ సహకారంతో అందిస్తున్న డ్యామ్ రిహాబిలిటేషన్ అండ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్ట్ (డిఆర్‌ఐపీ) నిధులను నాగార్జునసాగర్, శ్రీశైలం ఆనకట్టల మరమ్మతులకు, అలాగే తెలంగాణలోని ఇతర సాగునీటి ప్రాజెక్టుల నదీ పరిరక్షణ, మట్టినిక్షేపాల తొలగింపుకు వినియోగించాలని సూచించారు.

కృష్ణా జలాల వివాద పరిష్కారానికి కేంద్ర జోక్యం అవసరంలి

తెలంగాణకు తగిన నీటి వాటా హక్కును సాధించేందుకు కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్-2 (కెడబ్ల్యూడీటీ-2) విచారణను వేగవంతం చేయాలని, ఇందులో కేంద్రం జోక్యం చేసుకోవాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. ఈ హామీలతో, తెలంగాణ ప్రభుత్వం తన నీటి హక్కుల కోసం పోరాడుతున్న అంశానికి ఈ సమావేశం సంపూర్ణ మద్దతు పలికిందని ఆయన చెప్పారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలు వేగవంతంగా జరగడానికి రెండు రోజుల పాటు రాజస్థాన్ రాష్ట్రంలోని ఉదయ్ పూర్ లో జరిగిన రెండు రోజుల జాతీయ స్థాయి నీటిపారుదల శాఖామంత్రుల సదస్సు ఎంతగానో దోహదపడుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు

## రాష్ట్రంలో త్వరలో ఉపఎన్నికలు, కాంగ్రెస్ ప్రభుత్వ గ్రాఫ్ పడిపోతోంది- కేసీఆర్

మొదటి పేజి తరువాయి




ఇది ఖండించదగ్గ విషయం" అని సీరియస్ టోన్‌తో అన్నారాయన. అయితే.. ఇప్పటికీ మించి పోయింది ఏమీ లేదని.. లోకల్ బాడీ ఎన్నికల్లో పార్టీ కోసం అంతా కష్టపడాలని సూచించారు.

27న భారీ బహిరంగ సభ

ఇక.. ఏప్రిల్‌లో బీఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలు ఉంటాయని.. ఏడాది పొడవునా ఘనంగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ఏప్రిల్ 10 నుంచి 27వ తేదీ దాకా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని, ప్రతీ జిల్లా కేంద్రంలో ఈ కార్యక్రమం నిర్వహించాలని నేతలకు సూచించారాయన.

ఏప్రిల్ 10వ తేదీన పార్టీ ప్రతినిధుల సభ ఉంటుందన్నారు. అలాగే.. ఏప్రిల్ 27వ తేదీన భారీ బహిరంగ సభ ఉంటుందని ఆయన కేడర్‌కు తెలిపారు. అలాగే బహిరంగ సభ తర్వాత పార్టీ సంస్థాగత కమిటీలను వేయాలని నిర్ణయించిన ఆయన.. ఆ కమిటీలకు ఇంఛార్జిగా సీనియర్ నేత హరీష్ రావు(%ఋతీఅంష్ట్ర ఋశీ%)కు బాధ్యతలు అప్పజెప్పారు. అలాగే పార్టీ అనుబంధం సంఘాల పటిష్టతకు సీనియర్ నేతలతో కమిటీలు వేయనున్నట్లు ప్రకటించారు. అక్టోబర్ లేదా నవంబర్‌లో బీఆర్ఎస్ అధ్యక్ష పదవికి ఎన్నికలు ఉంటాయని ప్రకటించారు.

భవిష్యత్తు బీఆర్ఎస్‌దే

త్వరలో పార్టీలో సమూల మార్పులు ఉంటాయి. శిక్షణా తరగతులు నిర్వహిస్తాం. మహిళా కమిటీలు ఏర్పాటు చేస్తాం. డీలిమిటేషన్‌తో అసెంబ్లీ స్థానాలు 160 అవుతాయి. అందులో మహిళలకు 53 సీట్లు కేటాయిస్తాం. పోరాడి సాధించుకున్న తెలంగాణ.. ఇప్పుడు అభివృద్ధిలో వెనక్కి పోతోంది. గత గాయాల నుంచి కోలుకున్న తెలంగాణను అస్థితికి తీసుకెళ్తున్నారు. మరోసారి దోపిడీ, వలసవాదుల బారిన పడకుండా కాపాడుకోవాలి. ఈ 25 ఏళ్ల స్ఫూర్తితో కార్యకర్తలు మళ్లీ పోరాడాలి. బీఆర్ఎస్.. తెలంగాణ అస్థిత్వ పార్టీ. బీఆర్ఎస్ అంటే ఒక్కసారి ఓటమితో కొట్టుకుపోయే పార్టీ కాదు. తెలంగాణలో కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోతోంది. భవిషత్తులో కాంగ్రెస్ మళ్లీ గెలవదు. వంద శాతం మళ్లీ అధికారంలోకి వస్తాం. ప్రజల కోసం పార్టీ నేతలు, కార్యకర్తలు పని చేయాలి. భవిష్యత్తు బీఆర్ఎస్‌దే. తెలంగాణ ప్రజలకు శాశ్వత విజయమే బీఆర్ఎస్ లక్ష్యం.

ఉప ఎన్నికలు గ్యారెంటీ

తెలంగాణలో ఉప ఎన్నికలు ఖచ్చితంగా వస్తాయని పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో కేసీఆర్ వ్యాఖ్యానించారు. ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలపై వేటు పడడం ఖాయం. ఈ అంశంపై నేనే లాయర్లతో మాట్లాడా. తెలంగాణలో త్వరలోనే ఉప ఎన్నికలు రాబోతున్నాయి అని అన్నారాయన.

ఒర్రకండిరా బాబూ..

సుమారు ఏడు నెలల తర్వాత కేసీఆర్ తెలంగాణ భవన్‌కు రావడంతో అక్కడ కోలాహలం నెలకొంది. అయితే.. కేసీఆర్ కార్యాలయానికి చేరుకున్న సమయంలో కేడర్ మధ్య తోపులాట చోటు చేసుకోగా.. ఆయన ఇబ్బంది పడ్డారు. కార్యకర్తలంతా ఆయన్ని చుట్టుముట్టి 'సీఎం.. సీఎం' అంటూ నినాదాలు చేశారు. దీంతో ఆయన ఒకింత అసహనానికి లోనయ్యారు. 'ఒర్రకండిరా బాబూ.. మీకు దండం పెడతా..' అంటూ పిలుపు ఇచ్చారు. అయినా కేడర్ చల్లారలేదు. ఈ క్రమంలో తోపులాట చోటు చేసుకోగా.. ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

తెలంగాణ భవన్‌కు కేసీఆర్ వస్తుండటంతో కోలాహలం

కేసీఆర్ పాస్‌పోర్ట్ రెన్యువల్

అంతకు ముందు .. కేసీఆర్ సిద్దిపేట జిల్లా ఎర్రవల్లి ఫామ్ హౌస్ నుంచి నగరానికి వచ్చారు. ముందుగా సికింద్రాబాద్ పాస్‌పోర్టు కార్యాలయానికి వెళ్లారు. అక్కడ డిప్లోమేటిక్ పాస్‌పోర్టును అప్పగించి.. సాధారణ పాస్‌పోర్టును రెన్యువల్ చేసుకున్నారాయన. ఆ టైంలో భార్య శోభ, మాజీ ఎంపీ సంతోష్‌లు వెంట ఉన్నారు. అక్కడి నుంచి బంజారాహిల్స్ నందినగర్‌లోని నివాసానికి చేరుకున్నారు.

## నియోజకవర్గ పర్యటనల్లో ముందుగా

## కార్యకర్తలతో సమావేశం: నారా లోకేశ్ నిర్ణయం

మొదటి పేజి తరువాయి



భేటీ కావాలని మంత్రి నారా లోకేశ్ నిర్ణయించుకున్నారు. బాబు ష్యూరిటీ- భవిష్యత్ కు గ్యారెంటీ, పార్టీ సభ్యత్వం, ఓటర్ వెరిఫికేషన్, మన టీడీపీ యాప్ లో ఉత్తమ పనితీరు కనబరిచిన కార్యకర్తలు, నాయకులతో ఎక్కువ సమయం కేటాయించనున్నారు. అందులో భాగంగానే నేడు తిరుపతిలో పర్యటిస్తున్న మంత్రి నారా లోకేశ్... ముందుగా టీడీపీ కార్యాలయంలో క్లస్టర్, యూనిట్, బూత్ ఇంఛార్జ్ లతో పాటు బాబు ష్యూరిటీ-భవిష్యత్ కు గ్యారెంటీ, మన టీడీపీ యాప్, సభ్యత్వ నమోదులో ఉత్తమ పనితీరు కనబరిచిన కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఉత్తమ పనితీరు కనబరిచిన వారిని అభినందించారు. ఈ సందర్భంగా కార్యకర్తల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యలను పరిష్కరించి అండగా ఉంటానని వారికి భరోసా ఇచ్చారు.

పనిచేసే వారిని ప్రోత్సహిస్తా

పార్టీని బలోపేతం చేసేందుకు నేను సగం రోజు మీతో గడుపుతున్నాను. పార్టీ, ప్రభుత్వం రెండూ అనుసంధానమై ముందుకు పోవాల్సిన అవసరం ఉంది. పార్టీలో నూతనంగా క్లస్టర్, యూనిట్, బూత్ విధానాన్ని తీసుకురావడం జరిగింది. గతంలో నేను పాదయాత్ర చేసినప్పుడు.. అన్నా నేను కష్టపడ్డాను.. నన్ను గుర్తించడం లేదని చాలా మంది నాతో చెప్పారు. సీనియర్లు, జూనియర్లను సమానంగా గౌరవిస్తా, పనిచేసే వారిని ప్రోత్సహిస్తా. పార్టీ లేకపోతే మనం ఎవరూ లేము అని గుర్తుంచుకోవాలి. ఇవాళ మనకు సమాజంలో గౌరవం లభిస్తోందంటే అందుకు కారణ తెలుగు దేశం పార్టీనే.

కార్యకర్తల సమస్యలు తెలుసుకుని, వారికి అండగా నిలబడాలి

ఎన్నికల్లో గెలిచాం, తిరుగులేదనే ధోరణి సరికాదు. నిత్యం ప్రజల్లో ఉండాలి. మంగళగిరిలో నేను 91వేల మెజార్టీతో గెలిచా. నాకు ఎంత పని ఒత్తిడి ఉన్నా మంగళగిరి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటున్నా. బాధ్యత పెరిగింది. కార్యకర్తల సమస్యలు తెలుసుకుని, వారికి అండగా నిలబడాలి. అలకలు మానుకుని నాయకులు సమిష్టిగా పనిచేయాలి. గత ఐదేళ్లలో మనం అనేక కష్టాలు ఎదుర్కొన్నాం. అక్రమ కేసులు పెట్టారు, లాఠీఛార్జి చేశారు. అవన్నీ మర్చిపోకూడదు.

వైసీపీ దుష్ప్రచారాలను తిప్పికొట్టాలి

పార్టీ ఏ కార్యక్రమం పిలుపునిచ్చినా కలిసికట్టుగా పనిచేయాలి. ప్రజల్లోకి తీసుకెళ్లాలి. గ్రూప్ రాజకీయాలకు దూరంగా ఉండాలి. వైసీపీ నేతలు రెడ్ బుక్ గురించి మాట్లాడుతున్నారు. వైసీపీ నాయకులు ప్రజలను, మనల్ని ఇబ్బంది పెట్టారు. తప్పుచేసిన వారిని పద్ధతి ప్రకారం చట్టపరిధిలో శిక్షిస్తాం. వైసీపీ దుష్ప్రచారాలను తిప్పికొట్టాలి

కార్పొరేటర్ల తో సమావేశమైన నారా లోకేశ్

కార్యకర్తలతో సమావేశం అనంతరం మంత్రి నారా లోకేశ్ తిరుపతి నగర కార్పొరేటర్లతో సమావేశం అయ్యారు. వార్డుల అభివృద్ధికి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో అధికారులకు ఈటల వార్నింగ్

హైదరాబాద్ : ఐఏఎస్ లు, ఐపీఎస్ లు పబ్లిక్ సర్వెంట్లు.. ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పనిచేయాలని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ హితవు పలికారు. ప్రభుత్వంలోని పెద్దలు చెప్పారని నిబంధనలకు విరుద్ధంగా నడుచుకుంటే మాజీ ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మికి పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. తాము కూడా ఆరెంజ్ బుక్ మెయింటెయిన్ చేస్తున్నామని ఈటల చెప్పారు. రూల్స్ కు విరుద్ధంగా, ప్రతిపక్ష నేతలను వేధింపులకు గురిచేయడమే లక్ష్యంగా పనిచేస్తున్న అధికారుల పేర్లను అందులో రాసుకుంటున్నామని తెలిపారు. సమయం వచ్చినపుడు లెక్కలతో బయటపెట్టి ఫలితం అనుభవించేలా చేస్తామని ఈటల పేర్కొన్నారు. ఈమేరకు బుధవారం వరంగల్ జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈటల ఈ వ్యాఖ్యలు చేశారు. బాస్‌ల ఆదేశాల ప్రకారం కాకుండా, చట్టప్రకారం నడుచుకోవాలని ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు ఈటల సూచించారు. చట్టం నుంచి ఎవరూ తప్పించుకోలేరని, పిల్లి కళ్లు మూసుకొని పాలు తాగినట్లుగా పనిచేస్తే ఎట్టి పరిస్థితుల్లోను ఊరుకోబోమని స్పష్టం చేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ప్రచారానికి వెళ్తే ప్రజలు బీజేపీకి సంపూర్ణ మద్దతు ఇస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థను బీఆర్ఎస్ భ్రష్టు పట్టించిందని, ప్రస్తుతం కాంగ్రెస్ కూడా అదే పద్ధతిలో ముందుకు సాగుతోందని ఆరోపించారు. కాంగ్రెస్ కు కూడా బీఆర్ఎస్ కు పట్టిన గతే పడుతుందని ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

## చంద్రబాబుకు సెక్యూరిటీ

## కూడా లేకుండా చేస్తా: జగన్



గుంటూరు మిర్చి యార్డ్ పర్యటనకు వైసీపీ అధినేత జగన్ వెళ్లిన సంగతి తెలిసిందే. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పర్యటనకు అనుమతి లేదని జిల్లా ఎన్నికల అధికారి అయిన జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఆయన తన పర్యటనకు వెళ్లారు. జగన్ తన పర్యటన సందర్భంగా మిర్చి రైతులను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రతిపక్ష నేత అయిన తనకు ప్రొటోకాల్ ఇవ్వలేదని మండిపడ్డారు. ఎన్నికల కోడ్ అంటూ... కనీస పోలీస్ భద్రతను కూడా కల్పించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వంలో మిర్చి రైతులకు అత్యధిక మద్దతు ధర ఇచ్చామని జగన్ చెప్పారు. ఇప్పుడు రైతు సమస్యలపై మాట్లాడేందుకు వస్తుంటే... తనను అడ్డుకున్నారని మండిపడ్డారు. మళ్లీ వచ్చేది వైసీపీ ప్రభుత్వమేనని... అప్పుడు చంద్రబాబుకు సెక్యూరిటీ కూడా లేకుండా చేస్తామని వ్యాఖ్యానించారు. రైతుల కష్టాలు చంద్రబాబుకి పట్టడం లేదని విమర్శించారు. జగన్ గుంటూరు పర్యటనకు ఈసీ అనుమతిని నిరాకరించింది. ఎన్నికల కోడ్ అమల్లో ఉందని తెలిపింది. అయినా ఈసీ ఆదేశాలను ఉల్లంఘించి జగన్ గుంటూరు పర్యటన చేపట్టారు. ఈనాటి పర్యటనపై ఈసీ తదుపరి చర్యలు తీసుకుంటుందా? లేదా? అనేది వేచి చూడాలి.

# మిలీషియా కమాండర్ లొంగుబాటు...



ఎటపాక (జనం రిపోర్టర్ ):సిపిఐ మావోయిస్టు గొంపాడ్ ఆర్పీసీ మిలీషియా కమాండర్ మడకం రామ మంగళవారం ఎటపాక పోలీసు స్టేషన్ లో రంపచోడవరం ఓఎస్డీ జగదీష్ ఆడహళ్లి ఎదుట లొంగిపోయాడు.పత్రికా సమావేశంలో ఓఎస్డీ వివరాలు వెల్లడించారు.మడకం రామ గొంపాడ్ గ్రామం,మైత పంచాయతీ ,సుక్మా జిల్లా,ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం.2014 సంవత్సరం లోనే 14 సంవత్సరాల వయస్సులో సిపిఎం కమాండర్ దీర్ఘో భీమా,మిలీషియా సభ్యుల ప్రేరణతో బాలల సంఘం లో జాయిన్ అయ్యాడు.2018లో సోలంపల్లి ఎల్.ఓ ఎస్ సభ్యుడిగా నియమింపబడ్డాడు.అసమయంలో బిజిఎల్ ఆయుధం తో పాటు 12 సెల్లులు కేటాయించారు.2019 సంవత్సరం,2021 సంవత్సరంలో బేజ్జి పోలీసు స్టేషన్ ఎదుట పోలీసుల హతమార్చలనే ఉద్దేశ్యంతో జరిపిన దాడిలో ఇద్దరు పోలీసులు మరణించారు.ఈ ఘటనలో పాల్గొన్నాడు.అదే సంవత్సరం ఎర్రబోరు అటవీ ప్రాంతంలో 7 లారీలను దగ్ధం చేసిన ఘటన లో ఇతను పాల్గొన్నాడు.2023 లో వేలిపోచ గ్రామ శివార్లలో రెండు టాటా మ్యాజిక్ లు దగ్ధం చేసిన ఘటనలో,అదే సంవత్సరం పోలీసులును హతమార్చలనే ఉద్దేశ్యంతో మిలీషియాసభ్యులుతో ఐఈడి లు అమర్చిన ఘటనలో పాల్గొన్నాడు.2024 లో కుంట పోలీసు స్టేషన్ పరిధిలోఎన్నికల పోలింగ్ బూత్ మీద కాల్పులు జరిపిన ఘటనలో పాల్గొన్నారు.మావోయిస్టు సిద్దాంతాలుకు విసిగిపోయి ,మావోయిస్టు లో ఆదరణ తగ్గి ,మావోయిస్టు పార్టీ వీడి సాధారణ జీవితం గడపాలని నిర్ణయించుకున్నాడన్నారు.మావోయిస్టు పార్టీ వీడిన వారికి ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎటపాక సిఐ కన్నపరాజు,సీఆర్పీఎఫ్ అధికారులు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఎకరాకు సాగునీరు ప్రతి గ్రామానికి త్రాగునీటి సాధనకై

## కడపనగరంలోజరుగు రాయలసీమ నెల్లూరు ప్రకాశం జిల్లాల ప్రాజెక్టులు మహాసభ ను జయప్రదం చేయండి వీటి రామాంజనేయులు



పుట్లూరు,(జనం రిపోర్టర్ ):ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం అనంతపురము జిల్లా అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో పుట్లూరు మండల అరకటివేముల గ్రామంలో పాత సచివాలయం సమీపంలో ప్రాజెక్టుల మహాసభ కరపత్రాలు విడుదల చేయడం జరిగినది. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీటి రామాంజనేయులు మాట్లాడుతూ,కరువు వలసలు ఆత్మహత్యలకు నిలయంగా మారిన రాయలసీమ శాశ్వతవిముక్తికి పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులు పంట కాలువలకు పూర్తిగా నిధులు నీటి వివాదాలకు శాశ్వత పరిష్కారం ,నికర జలాలు కేటాయించి ప్రతి గ్రామ పట్టణానికి త్రాగునీరు ప్రతిఎకరాకుసాగునీరు, సాధించాలన్న లక్ష్యంతో మరో మారు ఉద్యమానికిసన్నద్ధం చేసేందుకు కడపలో జరుగు రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం, ప్రాజెక్టుల మహా సభను జయప్రదం చేయాలని కరువు సీమకు కృష్ణ జలాలే ఏకైక శరణ్యమని గతంలోనే రైతు సంఘాలు కమ్యూనిస్టు పార్టీలు పోరాటాలు చేశాయని ఆ పోరాటాల ఫలితంగా హంద్రీనీవా ,గాలేరు ,నగరి, ప్రాజెక్టులను తీసుకొని వచ్చారని కానీ నేటికీ ఈ ప్రాజెక్టులను పూర్తి చేయకుండా కాలయాపన చేస్తున్నారని, రాష్ట్రంలో రాయలసీమ పేరు చెప్పి అన్ని ప్రాజెక్టుల ను పూర్తి చేస్తున్నామన్నారు గాని రాయలసీమలో ఉండే ఎండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయలేదన్నారు వరుస కరువుతో ఇబ్బందులు పడుతూ వేసిన పంటలు పండక అప్పులు ఊబిలో కూరుకుపోయి రైతులు ఆత్మహత్యలు, ఆకలి చావుల, వలసలకు నిలయమైనఅనంతపురం జిల్లాలో 3,45, లక్షల ఎకరాలకు సాగునీరు అందించే హంద్రీనీవా ప్రాజెక్టును నిర్వీర్యంచేసే ప్రయత్నం చేస్తున్నారని కాలువను 10వేల క్యూసెక్కులకు పెంచి సాగు భూములకు నీరు ఇవ్వకుండా ఇప్పుడు 2వ దశ కాలువకు లైనింగ్ చేయడానికి పూనుకున్నారని కాలువకు లైనింగ్ చేస్తే జిల్లా రైతులమెడకు ఉరితాడు బిగించినట్లు అవుతుందన్నారు హంద్రీనీవా కాలవను వెడల్పు చేసి ఆయకట్టుకు నీరు ఇవ్వాలని ఉద్యమించ డానికి అలాగే రాయలసీమ జిల్లాలో ఉన్న అన్ని సాగు నీటి ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు ప్రతి గ్రామానికి త్రాగునీరు అందించే వరకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పోరాటాలను నిర్వహించటానికి ఈ ప్రాజెక్టుల మహాసభ ను జయప్రదం చేయాలని ఈ మహాసభకు అధిక సంఖ్యలోరైతులు,రైతుకూలీలుకౌలురైతులు పాల్గొని జయప్రదం చేయాలనిపిలుపునివ్వడమైనది.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల ఉపాధ్యక్షుడు బి.చిన్నకృష్ణుడు, అధ్యక్షుడు ఎన్.గోపాల కృష్ణ, రైతు సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ.చిన్నకుళ్ళాయప్ప, రైతు చిన్న ఓబులేసు, రైతు సంఘం నాయకుడు బాల నరసింహుడు, లక్షుమయ్య ఆంజనేయులు ,రాజు, కుల్లాయప్ప,తదితరులు పాల్గొన్నారు,ఇట్లు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పుట్లూరు మండల సమితి

# కేంద్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ ను సవరించాలి

## సిపిఎం,సిపిఐ, ఎంఎల్ మాస్ లైన్ డిమాండ్



(జనం రిపోర్టర్ ):కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ ను సవరించాలని సిపిఎం సిపిఐ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు బుధవారం అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రధాన రహదారిపై రాస్తారోకో చేశారు. అధ్యక్షతగా సిపిఎం మండల నాయకులు బి వెంకటేష్, సిపిఎం మండల కార్యదర్శి జిఎస్ గోపి, సిపిఐ పట్టణ కార్యదర్శి భాస్కర్, సిపిఐఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు ప్రసాద్ పాల్గొని ప్రసంగిస్తూ, తెలంగాణకు ద్రోహం- బడా బాబులకు బుజ్యం- కేంద్ర బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్మికులు ,రైతులు ,వ్యవసాయ కార్మికులు, విద్యార్థులు, యువకులు, మహిళలు కేంద్ర బడ్జెట్ నిర్మలా సీతారామన్ గారు ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్లకు, బడా బాబులకు అనుకూలంగా ఉందని ఈ బడ్జెట్ ప్రజలకు వ్యతిరేకంగా ఉందని అన్నారు. పేదలు పనిచేసే ఉపాధి హామీకి రెండు లక్షల కోట్లు కేటాయించాలని అనేక ఉద్యమాలు నిర్మించిన ,మున్సిపల్ పట్టణాలకు విస్తరించాలని పోరాడిన, 200 రోజులు పని కల్పించాలని కూలి పెంచాలని ఉద్యమిస్తుంటే బడ్జెట్లో 3000 కోట్లు కోతపెట్టారని అన్నారు. రైతులకు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను చట్టబద్ధం చేసే ఎం ఎస్ పి చట్టం తెచ్చేది లేదని అందుకు అవసరమైన నిధులు కేటాయించబోమని ఫిబ్రవరి 1న పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో స్పష్టం చేశారు. రైతన్నలను మార్కెట్ శక్తులకు దోపిడీకి వదిలేసింది. ఎరువుల సబ్సిడీలో 11 వేల కోట్ల రూపాయలు కోతబెట్టింది. వ్యవసాయ రంగానికి 10,000 కోట్ల రూపాయలు కోత పెట్టింది. భారతీయ భీమా రంగంలో 100% ఎఫ్డిఐ ప్రకటించి విదేశీ కార్పొరేట్ల చేతుల్లోకి పెట్టేందుకు సిద్ధమైంది. దేశ ప్రజల పొదుపుని స్వాహా చేసేందుకు విదేశీ కంపెనీలకు అప్పగించడం దేశభక్తి కాదు విదేశీ భక్తి .విద్యుత్తు రంగాన్ని కూడా ప్రైవేటీకరించాలని ప్రతిపాదించారు. ఈ చర్యలు దేశ అభివృద్ధికి ఆటంకమే కాకుండా సాధారణ ప్రజల జీవితాల మీద మోయలేని భారంగా తయారవుతాయి. కార్మికుల కనీస వేతనాల పెంపుదలకు గాని, ఇతర శ్రామిక ప్రజల ఆదాయాల మెరుగుదలకు గాని ఈ బడ్జెట్ లో ఎలాంటి ప్రతిపాదనలు లేవు. యాజమాన్యాల కోసం తెచ్చిన లేబర్ కోడ్స్ ను అమలు జరపాలని, సరళీకృత విధానాల అమలు మరింత వేగవంతం చేయాలని బడ్జెట్లో ప్రతిపాదించారు .12 గంటల పని విధానం పై ఇటీవల కార్పొరేట్లు పదేపదే మాట్లాడుతున్నారు. క్షేత్రస్థాయిలో వైద్య సేవలు అందించే ఆషాల ప్రసక్తి లేదు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఐసిడిఎస్ కు బడ్జెట్ కేటాయింపులు లేవు. స్కీం వర్కర్ల క్రమబద్ధీకరణకు గురించి గానీ 40 కోట్ల మంది అసంఘటిత కార్మికులకు సామాజిక భద్రతకు సంబంధించిన అంశాలు కానీ బడ్జెట్లో లేవు. 16% ఎస్సీలకు ఐదు శాతం బడ్జెట్, 15% ఉన్న మైనార్టీలకు 0.05% ,ఏడు శాతం ఉన్న గిరిజనులకు రెండు శాతం నిధులు కేటాయించి చేతులు దులుపుకున్నారు .కాబట్టి ఇది ప్రజా వ్యతిరేక బడ్జెట్ .తెలంగాణ పట్ల రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి గత 11 ఏళ్లుగా కేంద్ర బిజెపి ప్రభుత్వం వివక్ష కొనసాగుతూనే ఉంది .విభజన హామీలు నెరవేర్చలేదు. వెనుకబడిన జిల్లాలకు ఎటువంటి కేటాయింపులు లేవు. తెలంగాణకు తలమానికంగా ఉన్న సింగరేణి సంస్థకు కేటాయించాల్సిన బొగ్గు బ్లాక్లను వేలంపాటలు అమ్మకానికి పెడుతూ సంస్థలు దివాలా తీయించే ప్రయత్నం చేస్తున్నది. యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారు. విద్యుత్తు ఇతర కీలక రంగాలను ప్రైవేటు పరం చేసేందుకు సంస్కరణను పాటించే రాష్ట్రాలకు కేంద్రం నుండి అదనంగా నిధులు ఇస్తామని బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు. ఈ బడ్జెట్ కు వ్యతిరేకంగా మహాదాత నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు ఆర్ ఎన్ రమేష్, అజయ్, రాఘవేంద్ర, శ్రీను, సిపిఐ మండల నాయకులు శ్యాంసుందర్, కుతుబ్, ఇజ్రాయిల్, మాస్ లైన్ నాయకులు సామెల్, రత్నం తదితరులు పాల్గొన్నారు.

# రేపు పరశురాం పాత్రో పుస్తకావిష్కరణ



నార్పల(జనం రిపోర్టర్ ):సర్ రావు బహదూర్ అన్నెపు పరశురాం పాత్రో జీవిత చరిత్ర పుస్తకావిష్కరణ ఫిబ్రవరి 20వ తేదీన శాంతి కన్వెన్షన్ హాల్లో జరుగుతుందని దాన్ని జయప్రదం చేయాలని పుస్తక కమిటీ చైర్మన్ బుడుమూరు శ్రీరామమూర్తి పేర్కొన్నారు. బుధవారం ఓ ప్రైవేటు సమావేశ మందిరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా రచయిత గూన అప్పారావు మాట్లాడుతూ సంస్కరణలకు ఆద్యుడు, సంఘసంస్కర్త, ఉద్యమ నేత అన్నెపు పరశురాం పాత్రో జీవిత చరిత్ర పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని అందరూ జయప్రదం చేయాలన్నారు. ఈ సందర్భంగా బూర్జ వైస్.ఎంపీపీ బుడుమూరు సూర్యరావు మాట్లాడుతూ అనేక విశేషాలతో కూడిన పుస్తకాన్ని పరిశోధనాత్మకంగా అనేకంశాలను వెలికి తీసి మొట్టమొదటిసారిగా ఈ పుస్తకాన్ని భవిష్యత్ తరాలకు అందజేయడం కోసం కృషిచేస్తున్న రచయిత గూన అప్పారావుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీ మెంబర్ బి.వి.ఎస్.ఎన్.రాజు మాట్లాడుతూ పుస్తకావిష్కరణ కార్యక్రమం ఆమదాలవలస ఎమ్మెల్యే, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ (పి.యు.సి.) చైర్మన్ కూన రవికుమార్ చేతుల మీదుగా ఆవిష్కరణ నిర్వహిస్తున్నామన్నారు. అన్నెపు పరశురాం పాత్రో తన జీవితకాలంలో అనేక సంస్కరణలకు ఆధ్యుడని అట్లాంటి మహనీయుని చరిత్రను భవిష్యత్ తరాలకు అందజేయడం కోసం కృషి చేసే క్రమంలో అనేకమంది పెద్దలు పురుషోదకులు సహాయ సహకారాలు అందించిన వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ సామాజిక కార్యకర్త, కళింగ కల్చరల్ క్లబ్ మెంబర్ సీపాన రామారావు మాట్లాడుతూ గురువారం జరిగే అన్నెపు పరశురాం పాత్రో పుస్తకావిష్కరణ మహోత్సవానికి పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# 21న సీఎం రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయండి

## మఖ్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి



అమరచింత వనపర్తి ప్రతినిధి(జనం రిపోర్టర్ ):నారాయణపేట జిల్లా కేంద్రంలో ఈనెల 21వ తేదీ శుక్రవారం రోజు సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు మఖ్తల్ నియోజకవర్గం లోని 7 మండలాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మఖ్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి కోరారు. శుక్రవారం మధ్యాహ్నం 1గంటలకు సీఎం రేవంత్ రెడ్డి గారు నారాయణపేట జిల్లా కేంద్రానికి చేరుకుంటారని, మెడికల్ కాలేజీ ఆవరణలో నూతనంగా చేపట్టిన 100 పడకల మెడికల్ కాలేజీ, ఎంసీహెచ్ విభాగం (తల్లీబిడ్డల కేంద్రం)తోపాటు నర్సింగ్ కళాశాల, ఇతర అభివృద్ధి పనులను ప్రారంభిస్తారని తెలిపారు. మహిళా సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో పూర్తిగా మహిళల ఆధ్వర్యంలో నడపనున్న పెట్రోల్ బంక్ ను ప్రారంభించడం, జిల్లా మహిళా సమాఖ్య భవనానికి శంకుస్థాపన చేస్తారని చెప్పారు. అనంతరం జరిగే పబ్లిక్ మీటింగ్ లో సీఎం రేవంత్ రెడ్డి గారు ఇన్ చార్జి మంత్రి దామోదర ఉమ్మడి మహబూబ్ నగర్ శాసనసభ్యులు అందరూ పాల్గొంటారని, పెద్ద ఎత్తున మఖ్తల్ నియోజకవర్గం నుంచి సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

## ఎస్.కె కరిముల్లా గారి సహకారంతో ఆశ్రమంలో భోజనం పంపిణీ



పొదిలి (జనం రిపోర్టర్ ):దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మేము సైతం అనే కార్యక్రమంలో భాగంగా దివ్యాంగులకు నిరుపేదలకు భోజనం పంపిణీ చేస్తూ వస్తున్నారు ఈ కార్యక్రమంలో భాగంగా పొదిలి నివాసి ఎస్.కె కరీముల్లా గారు ప్రతినెల నిరుపేదలకు భోజన వసతి కల్పించమని ఫండ్ వస్తున్నారు దీని సందర్భంగా ఈరోజు పొదిలి రాజీవ్ నగర్ కాలనీలో ఉన్న నవ్యాంధ్ర దివ్యాంగుల సేవాసమితి వృద్ధాశ్రమంలో నివసిస్తున్న నలుగురు వృద్ధులు మరియు దివ్యాంగులకు ఈరోజు మంచి భోజనం పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫౌండర్ నరసింహారావు మరియు ఆంజనేయులు, రాధా తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కె ఓటు



బాపట్ల జిల్లా (జనం రిపోర్టర్ ):బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ లో జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర సమాచార,పౌర సంబంధాల, గృహ నిర్మాణశాఖల మంత్రి కొలుసు పార్థసారథి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తో కలిసి బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టభద్రులతో సమావేశమైయ్యారు. ఈ సందర్భంగా రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాల్సిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాపట్ల ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు,ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ మానం నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు రూపానందరెడ్డి, బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి,బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు,బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివ నారాయణ,ఆప్ కో చైర్మన్ సజ్జా హేమలత,తెలుగుదేశం పార్టీ నాయకులు చీరాల గోవర్ధన్ రెడ్డి,బాపట్ల పట్టణ బిజెపి అధ్యక్షులు బాల నారాయణ, బాపట్ల మండలం బీజేపీ అధ్యక్షులు శ్రీరామయ్య మరియు బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ ఉపాధ్యాయులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# పక్కా గృహాల నిర్మాణ లక్ష్యాలలో పెండింగ్ పనులు పూర్తి చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ చెప్పారు



బాపట్ల జిల్లా (జనం రిపోర్టర్ ):పక్కా గృహాల నిర్మాణాలలో ప్రభుత్వం లక్ష్యాలను చేరుకోడానికి అధికారులు కృషి చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. గృహ నిర్మాణాలపై సంబంధిత శాఖ అధికారులతో బుధవారం ఆయన స్థానిక కలెక్టరేట్ లో సమీక్ష నిర్వహించారు.పక్కా గృహాల నిర్మాణ లక్ష్యాలలో పెండింగ్ పనులు పూర్తి చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ చెప్పారు. మొదటి త్రైమాసంలో బాపట్ల జిల్లాకు 4,898 గృహాలు పూర్తి చేయాలని లక్ష్యం అన్నారు. ప్రస్తుతం 290 మాత్రమే పూర్తి చేయడంపై అసహనం వ్యక్తం చేశారు. మిగినవన్ని మార్చిలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గృహ నిర్మాణాలలో పని దినాలు కల్పించాలన్నారు. నిర్దేశించిన మాదిరిగా 90 పని దినాలు చూపి లబ్ధిదారులకు కూలి సొమ్ము చెల్లించాలన్నారు. అధికారులు నిర్లిప్తంగా వ్యవహరిస్తే సహించేది లేదన్నారు. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాల మేరకు వ్యక్తిగత మరుగుదొడ్లు ప్రతి ఇంటికి ఉండాలన్నారు. నిర్మాణమైన గృహాలలో మరుగుదొడ్లు నిర్మించుకుంటే అలాంటి వారికీ త్వరగా బిల్లులు చెల్లించాలని ఆదేశించారు. ఆర్థికంగా వెనుకబడిన లబ్ధిదారులకు ఇల్లు నిర్మించి ఇవ్వడానికి స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలన్నారు. స్వచ్ఛంద సంస్థల ద్వారా ఇళ్ళు నిర్మించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. గృహ నిర్మాణాలు జరిగిన కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించడానికి ప్రణాళిక రూపొందించాలన్నారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని సూచించారు. లబ్ధిదారులను చైతన్యపరిచడం, గృహాలు నిర్మించుకునేలా ఇంజినీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఈఇలు, డిఈలు, ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.



# మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన మండల విద్యాశాఖ అధికారి



బాపట్ల జిల్లా :-(జనం రిపోర్టర్ ): మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించినలి మండల విద్యాశాఖ అధికారి .మెనూ ప్రకారంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని వడ్డించాలని కర్లపాలెం మండల విద్యాశాఖ అధికారి టి యు మనోరంజని అన్నారు.బుధవారం స్థానిక కర్లపాలెం ప్రాథమిక పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డ్స్ ,రిజిస్టర్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా విద్యార్థుల విద్యా స్థాయి తెలుసుకొని, నాణ్యమైన పోషక విలువలతో కూడిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఆమె పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇనకొల్లు పోలీసు రావు. ఏం ఇందుమతి. డిఎల్ ప్రసన్న తదితరులు ఉన్నారు.

# శంకర్‌పల్లిలో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి: మండల బిజెపి అధ్యక్షురాలు లీలావతి బయానంద్



రంగారెడ్డి జిల్లా(జనం రిపోర్టర్ ):హిందూ ధర్మానికి వన్నె తెచ్చిన వీరుడు ఛత్రపతి శివాజీ అని శంకర్‌పల్లి మండల బిజెపి అధ్యక్షురాలు లీలావతి బయానంద్ అన్నారు. బుధవారం ఛత్రపతి శివాజీ రాజే భోంస్లే మహారాజ్ జయంతి సందర్భంగా మండల పరిధి పలు గ్రామాలలో ఆమె ఛత్రపతి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత దేశాన మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి మరాఠా వీరుడిగా పేరుగాంచిన భరతమాత ముద్దుబిడ్డ, స్త్రీని గౌరవించి హిందూ ధర్మానికి వన్నె తెచ్చిన వీరుడు ఛత్రపతి శివాజీ అని కొనియాడారు.భరతమాత మొఘలుల గుప్పిట్లో చిక్కుకుని విలవిల్లాడుతున్న సమయంలో ఓ శక్తి ఈ గడ్డపై పురుడు పోసుకుంది. ఖడ్గం చేత పూని ప్రళయ కాల రుద్రరూపాన్ని ధరించింది. మొఘల్ సామ్రాజ్యపు పునాదుల్ని బద్దలుగొట్టింది. దుర్గమమైన మార్గంలో ఓటమన్నదే లేకుండా ఒక్కో దుర్గాన్ని జయిస్తూ మహా సామ్రాజ్యాన్ని స్థాపించింది. భరతజాతికి ఊపిరిలూది కొత్త జవసత్వాలిచ్చింది. ఆ శక్తి పేరే ఛత్రపతి శివాజీ అని లీలావతి భయానంద్ పేర్కొన్నారు. స్వేచ్ఛ అనేది ఒక వరం, దీనిని ప్రతి ఒక్కరూ పొందే హక్కు ఉంది. స్త్రీలకున్న హక్కుల్లో గొప్పది తల్లికావడమే. మీరు మీ లక్ష్యాలను ప్రేమించడం ప్రారంభించినప్పుడు, మీకు అడ్డంకులు కనిపించవు ముందున్న మార్గం మాత్రమే కనిపిస్తుంది. మీరు ఉత్సాహంగా ఉన్నప్పుడు, పర్వతం కూడా మట్టి కుప్పలా కనిపిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.



# గోదావరిఖణి లో ప్రైవేటు పాఠశాల యాజమాన్య సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు....

## -ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్...



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 19. మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా గోదావరిఖని పట్టణంలో ప్రైవేటు పాఠశాల యాజమాన్య సంక్షేమ సంఘమ అధ్యక్షుడు అందే సమ్మరావు ఆధ్వర్యంలో స్థానిక జీఎం ఆఫీసు మూలమలుపు వద్ద గల శివాజీ విగ్రహం వద్ద జరిగిన వేడుకలకు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి, ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించిన అనంతరం కేక్ కట్ చేయడం జరిగింది..ఈ సంధర్భంగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ...మరాఠా యోధుడు,జాతి వీరత్వానికి ప్రతీక ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఆ మహాయోధుడికి ఘనంగా నివాళులు అర్పిస్తున్నామని,మొఘలుల బారి నుండి భారతదేశాన్ని కాపాడటంలో శివాజీ మహరాజ్ చేసిన పోరాటం మరువలేనిదని, ధైర్యసాహసాలకు ప్రతీకగా శివాజీ నిలిచారని, ఆనాడు శివాజీ మహారాజ్ చెప్పిన స్ఫూర్తిదాయకమైన మాటలు నేటి యువతరానికి మార్గదర్శనీయమని, వారి అడుగు జాడల్లో నేటి యువత ముందుండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మహంకాళి స్వామి, ఎండీ ముస్తఫా, గట్ల రమేష్, మారెల్లి రాజిరెడ్డి లతో పాటు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, పలు స్వచ్ఛంద సేవా సంస్థల బాధ్యులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



## ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడికి ఘన సన్మానం





నందలూరు,(జనం రిపోర్టర్ ):రాజంపేట శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో ఆర్యవైశ్య అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నిక కాబడిన గ్రందే సత్యనారాయణ, ముఖ్య సలహాదారులుగా తరిసెట్టి రమేష్ లు ఎన్నిక అయిన సందర్భంగా సోమవారం ప్రమాణ స్వీకారోత్సవంలో నందలూరు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నందలూరు ఆర్య సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఎంబలూరు నరసింహస్వామి, మాకం వెంకట కుమార్, మాజీ అధ్యక్షులు గెలివి మల్లికార్జున శెట్టి, వై. నరసింహారావు, గెలివి రత్నం శెట్టి, వల్లంకొండు చంద్రశేఖర్, పరిటాల ప్రసాద్, గెలివి నాగభూషణం, మేడ సత్యనారాయణ పాల్గొన్నారు.

## అమరచింతలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలు





అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):మరాఠా వీరుడు చత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఏబీవీపీ హిందూ వాహిని విశ్వహిందూ పరిషత్ నాయకులు బుధవారం అమరచింత పట్టణంలోని శివాజీ నగర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. జయంతి సందర్భంగా అమరచింత పట్టణంలో హిందూ వాహిని ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం శివాజీ నగర్ లో చత్రపతి శివాజీ మహారాజ్ పూజా కార్యక్రమం చేసి వారికి ఘన నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చాకలి రవి మంగ హరికృష్ణ సందీప్ రాజేష్ రాఘవేంద్ర చత్రపతి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ అష్టలక్ష్మి యాగం ప్రచారంలో భాగంగా గుండాల కాలనీలో విస్తృత ప్రచారం



ఎటపాక (జనం రిపోర్టర్ ): **గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి. అల్లూరి జిల్లా ఎటపాక మండలం ఉష్ణ గుండాల సమీపంలోని మార్చి 12 నుంచి 23 వరకు నిర్వహించే శ్రీ అష్టలక్ష్మి యాగం కార్యక్రమం ప్రచారంలో భాగంగా ఈరోజు అష్టలక్ష్మి పీఠం వ్యవస్థాపక చార్యులు శ్రీ పీతాంబరం రఘునాథ ఆచార్యులు స్వామీజీ గుండాల కాలనీలో స్థానిక సెంటర్లో గల**



**ఆంజనేయ స్వామి గుడి ప్రాంగణంలో స్థానికులతో, లోక కళ్యాణం కోసం నిర్వహించే ఈ బృహత్తరమైన కార్యక్రమంలో పాల్గొని శ్రీ అష్టలక్ష్మి అమ్మవారి అనుగ్రహాన్ని పొందాలని స్థానికులకు సూచించడం జరిగింది. అంతేకాకుండా ఆడవాళ్ళ కోసం సుమంగళి యాగం, కుంకుమార్చన, పిల్లల కోసం హయగ్రీవ యాగం మరియు వారికి ప్రతిమలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీ అష్టలక్ష్మి పీఠం వ్యవస్థాపక ఆచార్యులు శ్రీ పీతాంబరం రఘునాథచార్యులు స్వామీజీ, గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, గుండి రాము ఉప సర్పంచ్ తోట శశికుమార్, గాదె మాధవరెడ్డి, నక్క భాస్కరరావు,( రిటైర్డ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పంచాయతీరాజ్ ) ముదునూరి జగన్నాథ రాజ్, రాసాల నరసింహారావు, ఎడ్ల సత్యనారాయణ, గంపల హరినాథ్, రాసాల రాంబాబు, ఏసు పాక వెంకటేశ్వర్లు, ఎర్ర గొర్ల నరసింహారావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.**

# ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని భారీ మెజారిటితో గెలిపించుకుందాం

### కాంగ్రెస్ తోనే పట్టభద్రుల సమస్యల పరిష్కారం
### పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



కరీంనగర్,(జనం రిపోర్టర్ ):కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి పార్టీకి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్స్పష్టం చేశారు.కామారెడ్డి జిల్లా కేంద్రంలో పట్టభద్రులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహేష్ కుమార్ గౌడ్, ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు , మాజీ మంత్రివర్యులు షబ్బీర్ అలీ పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా పిసిసి చీఫ్ మాట్లాడుతూ పట్టభద్రులు ఆలోచించి ఓటు వేయాలని, కాంగ్రెస్ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డిని గెలిపిస్తేనే సమస్యలు పరిష్కారమవుతాయని పేర్కొన్నారు. కరీంనగర్- మెదక్ -ఆదిలాబాద్- నిజా మాబాద్ ఉమ్మడి జిల్లాల కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని ఆదరించి గెలిపిస్తే అన్ని విధాలా మేలు జరుగుతుందన్నారు. మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో నరేందర్ రెడ్డిని గెలిపించాల్సిన బాధ్యత పట్టభద్రులపై ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజలకు మెరుగైన పాలన అంది స్తుందన్నారు. నరేందర్ రెడ్డి స్థానికుడని, పట్టభద్రులంతా ఈ విషయాన్ని గమ నించి అందుబాటు



లో ఉన్న వారిని ఎన్నుకోవాలని కోరారు. స్థానికేతరులకు ఓటు వేసి వృథా చేసు కోవద్దన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను దశల వారీగా అమలు చేస్తూ వస్తుందని, విద్యావంతులంతా ఆలోచించి ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తుందన్నారు. ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ నరేందర్ రెడ్డి ని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.విద్యావేత్త నరేందర్ రెడ్డి కి ఉద్యోగ నిరుద్యోగ పట్టబద్రుల సమస్యలపై పూర్తిస్థాయిలో అవగాహన ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరికి తీసుకువెళ్లి పరిష్కరించే సత్తా ఆయనకే ఉందని అధికార కాంగ్రెస్ పార్టీతోనే పట్టభద్రుల సమస్యలు పరిష్కారం అవుతాయని అబద్దాలు,అసత్య ప్రచారాలు చేసుకుంటూ ఓట్ల కోసం వస్తున్న నాయకుల మాటలు నమ్మవద్దని, రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

**- సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలు నమ్మవద్దు**

**- స్థానికంగా అందుబాటులో ఉండి సేవ చేస్తా**

**- ఓట్ల కోసం వచ్చి పారాచుట్ లీడర్లను నమ్మవద్దు**

**ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి**

పట్టభద్రులు తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని కాంగ్రెస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి తెలిపారు. ఇప్పటి వరకు తమ విద్యాసంస్థలు ద్వారా ఎందరో పేద విద్యార్థులకు చదువులు అందించామని, రానున్న రోజుల్లో పేద విద్యార్థులకు రాయితీ కల్పిస్తానని హామీ ఇచ్చాడు. తనపై సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలను ఖండించారు. దాదాపు 5 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. గిట్టని వాళ్ళు చేసే అసత్య ఆరోపణలు పట్టభద్రులు నమ్మవద్దని కోరారు...ఈకార్యక్ర మంలో పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్, మంత్రి జూపల్లి కృష్ణారావు, జుక్కల్ శాసనసభ్యులు లక్ష్మీకాంతారావు, ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు మరియు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్ కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

## అసంక్రమిత వ్యాధుల గుర్తింపు, నివారణకు ప్రత్యేక డ్రైవ్.



ఎటపాక (జనం రిపోర్టర్ ): ఎటపాక మండలం లక్ష్మీపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గన్నవరం పంచాయతీ కాపుగొంపల్లిలో అసంక్రమిత వ్యాధుల గుర్తింపు,నివారణకు ప్రత్యేక డ్రైవ్ నాన్-కమ్యూనికేబుల్ డిసీజెస్ (ఎన్సీడీ) కార్యక్రమంలో భాగంగా బుధవారం ఏఎన్ఎం ఆదిలక్ష్మి ,సామాజిక ఆరోగ్య కార్యకర్త (ఆశ వర్కర్) ప్రేమ వాహిని గ్రామస్తులకు మధుమేహం,రక్తపోటు,నోటి క్యాన్సర్ ,రొమ్ము, క్యాన్సర్,గర్భాశయం క్యాన్సర్, పరీక్షలు చేసి ప్రజలకు అవగాహన కల్పించారు.దేశవ్యాప్తంగా రోజురోజుకు అసంక్రమిత వ్యాధులు నాన్-కమ్యూనికేబుల్ డిసీజెస్ (ఎన్సీడీ) వ్యాధులు పెరుగుతోన్న నేపథ్యంలో కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ఎన్సీడీ వైద్య పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించింది.ఈ మేరకు అన్ని రాష్ట్రాలకు కేంద్రం తాజాగా లేఖలు రాసింది. ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల(బస్తీ దవాఖానాలు,సబ్సెంటర్లు)తో పాటు ఇతర ప్రభుత్వ ఆస్పత్రులన్నిటా ఈ నెల 20 నుంచి మార్చి 31 వరకు ఎన్సీడీ వైద్య పరీక్షలు చేపట్టాలని అందులో సూచించింది.30 ఏళ్ల పైబడిన వారందరికీ ఈ పరీక్షలు చేయాలని కోరింది.జాతీయ ఆరోగ్య మిషన్లో భాగంగా ఇప్పటి దాకా ఆశా,ఏఎన్ఎమ్లు ఇంటింటికీ తిరిగి ఎన్సీడీ పరీక్షలు నిర్వహిస్తూ వస్తున్నారు.ఈసారి మాత్రం ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలతో పాటు అన్ని సర్కారీ దవాఖానాల్లోనూ ఈ ప్రత్యేక ఎన్సీడీ పరీక్షల డ్రైవ్ చేపట్టాలని కేంద్రం ఆదేశించింది.ముఖ్యంగా రక్తపోటు,మధుమేహంతో పాటు నోటి, రొమ్ము,గర్భాశయ ముఖ ద్వార కేన్సర్ల తనిఖీలు చేయాలని సూచించింది.జాతీయ అసంక్రమిత వ్యాధుల నివారణ,నియంత్రణ కార్యక్రమంలో భాగంగా దీన్ని చేపట్టినట్లు ఆ లేఖలో పేర్కొంది. అన్ని సర్కారీ దవాఖానాల్లో ఎన్సీడీ పరీక్షలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించింది. ఎప్పటికప్పుడు తనిఖీల వివరాలను ఎన్సీడీ పోర్టల్లో రోజూవారీగా అప్లోడ్ చేయాలని ఆదేశించింది.రాష్ట్రస్థాయి ఎన్సీడీ నోడల్ అధికారులు, ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎన్సీడీ కన్సల్టెంట్లతో పాటు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యే జిల్లా నోడల్ అధికారులంతా ఎప్పటికప్పుడు ఎన్సీడీ పరీక్షల ప్రగతిపై సమీక్ష నిర్వహించాలని కోరింది.ఈ ప్రత్యేక డ్రైవ్ ముగిసిన తర్వాత ఏప్రిల్ నెల నుంచి వారంలో రెండు రోజులపాటు (స్థిర రోజులు) క్షేత్రస్థాయికి వెళ్లి ఎన్సీడీ పరీక్షలు కొనసాగించాలని సూచించింది.

## మొక్కజొన్న పంటకు అధిక మోతాదులో యూరియా వాడరాదు



పొన్నూరు (జనం రిపోర్టర్ ): మొక్కజొన్న పంటలో యూరియా అధికంగా వాడరాదని పొన్నూరు వ్యవసాయ అధికారి దేగల వెంకట్రామయ్య పేర్కొన్నారు. బుధవారం పొన్నూరు మండల పరిధిలోని దోప్పల పూడి మన్నవ గ్రామాలలో జరిగిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. యూరియా వాడటం వలన భూములు చౌడుగా మారిపోయి దిగుబడులు తగ్గుతాయని సూచించారు.ఒక్కసారికే నాలుగు నుంచి ఐదు బస్తాల యూరియా మొక్కజొన్నకు వాడుతున్నట్లు పరిశీలించామని తెలిపారు.తదుపరి పంటలకు చీడపీడలు తెగుళ్లు ఏమైనా ఆశించిన యెడల వాటి నివారణ సాధ్యం కాదని చెప్పారు.మినుము, పెసర పంటలలో గ్రోత్ ప్రమోటర్స్ వాడినంత ఎక్కువగా ఫార్ములేషన్ నెంబర్ 4 మల్టీకే వాడుటకు రైతులు సుముఖత చూపటం లేదన్నారు.మల్టీకే ఎక్కువగా అంటే మూడు నుంచి నాలుగు సార్లు పిచికారీ రూపంలో మినుము, పెసర పంటలకు అందించిన యెడల పైరు నీటి ఎద్దడిని తట్టుకునే శక్తిని పంట పెంచుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి దోప్పల పూడిలో సజ్జ బ్రహ్మయ్య , మన్నవలో పొన్నూరు మండల తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ బండ్లమూడి బాబురావు తదితరు రైతులు, రైతు సేవ కేంద్రం సిబ్బంది షరీఫా , రేష్మ,సురేష్ బాబు పాల్గొన్నారు.

## : యుపిఎస్ దుర్గయ్య పల్లె పాఠశాలకు కలెక్టర్ టీం సందర్శన.....
## గణితంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థికి రెండు వేలు బహుమతి....



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం: ఫిబ్రవరి 19.స్థానిక యుపిఎస్ దుర్గయ్య పల్లి పాఠశాలను పెద్దపల్లి జిల్లా కలెక్టర్ టీం సందర్శించి, తరగతి వారీగా విద్యార్థుల నైపుణ్యాలను పరీక్షించారు. ఒకటవ తరగతి, రెండవ తరగతి విద్యార్థులు కనబరిచిన ప్రతిభను ప్రశంసించారు. జిల్లా విద్యాధికారి మాధవి ఒకటవ తరగతి విద్యార్థి ఆదిత్య గణితంలో కనబరిచిన ప్రతిభ కు చాలా సంతోషించారు.పాఠశాల ఉపాధ్యాయులను ఎంతగానో అభినందించారు. ఆదిత్య కనబరిచిన ప్రతిభకు పురస్కారంగా డి ఆర్ పి సంపత్ రెడ్డి రెండు వేల రూపాయలు నగదు బహుమతిని అందించారు. ఆదిత్య పై ప్రశంసల జల్లు కురిపించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేణుకను విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధకు ఎంతగానో మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏయం ఓపీఎం షేక్, పాఠశాల కాంప్లెక్స్ హెడ్మాస్టర్ జయరాజ్ ,పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.ఎఫ్.సి.ఎల్ నూతన కాంట్రాక్టు కార్మిక కమిటీ నియామకం....



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 19. బుధవారం రోజున స్థానిక దుర్గా నగర్లోని లక్ష్మీప్రసన్న గార్డెన్ లో ఉదయం 10 గంటలకు రామగుండం ఫెర్టిలైజర్ కెమికల్ లిమిటెడ్ ఆర్.ఎఫ్.సి.ఎల్ ,కాంట్రాక్టు కార్మిక సంఘం ఏకగ్రీవంగా 250 మంది కార్మికుల సంతకాలతో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.ఈ కమిటీ గౌరవ అధ్యక్షులుగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోగా, కమిటీ అధ్యక్షునిగా నెలికంటి రాముని ఎన్నుకోవడం జరిగింది.మిగతా కమిటీని ఆర్.ఎఫ్.సి.ఎల్ కార్మికుల విభాగాల వారిగా, కంపెనీ చుట్టుప్రక్కల గ్రామాల, రామగుండం మున్సిపల్ కార్పొరేషనుకు సంబంధించిన తాజా మాజీ ప్రజాప్రతినిధులతో పాటు పూర్తి స్థాయిలోకమిటీని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సమక్షంలో ఎన్నుకొని ప్రకటించడం జరుగుతుందని నాయకులు తెలిపారు.ఈ ఎన్నిక కార్యక్రమంలో ఎల్కలపల్లి మాజీ సర్పంచ్ చిట్టబోయిన రాజ్ కుమార్, మాజీ కార్పొరేటర్ కందుల సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బూర్ల శ్రీను, కన్నూరి శంకర్, దబ్బెట మల్లేష్, ఎరుకల అంజి, రమేష్ రెడ్డి, ధాతు శ్రీను, దూస రాజేష్, జనగామ శ్రీనాథ్రెడ్డి .సందీప్, పన్నాల శ్రీను మట్టపల్లి సంజీవ్, పెంచాల తరుణ్ లతో పాటు దాదాపుగా 250 మంది ఆర్ ఎఫ్ సి ఎల్ కార్మికులు పాల్గొనడం జరిగింది.

## గీర్వాణి పాఠశాలలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



చొప్పదండి,(జనం రిపోర్టర్ ):చొప్పదండి పట్టణంలోని గీర్వాణి విద్యాలయంలో చత్రపతి శివాజీ జన్మ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కొండ గంగయ్య మాట్లాడుతూ ల్..శివాజీ భారతదేశ యోధులలో గొప్ప వారని, మొగలు సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడి హిందూ, మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించారని, ఇతని ధైర్య సాహసాలు, వ్యూహాత్మక ప్రతిభ, స్త్రీల పట్ల గౌరవం కీర్తించదగినవని, భారతదేశ చరిత్రలో ఇతని పేరు చిరస్థాయిగా నిలపడం జరిగిందని, ఇతనిని భారత నావికాదళ పితామహుడని పిలుస్తారని, అతని ధైర్య సాహసాలు మీరు కూడా అలవర్చుకోవాలని విద్యార్థులందరికీ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అందుర్తి లత పాఠశాల కోఆర్డినేటర్స్ కోడూరి నాగరాజు, సిరిపురం శ్రీనివాస్ ఉపాధ్యాయులు సుమలత, సిరి చందన కీర్తి ప్రియ అక్షయ సంజన అనూష వనజ యోగ మాస్టర్ సత్తినేని శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## 14 నెలల బాబుకి ఉపాధ్యాయులు ఆర్థిక సహాయం



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 19 జనం రిపోర్టర్:అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలోని కోసూరు వారి వీధి జిపిఎస్ పాఠశాలలో సి ఆర్ టి గా పనిచేస్తున్న తలారి రేవతి కుమారుడు 14 నెలల బాబుకి మెదడుకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్నట్లు విషయం తెలిసిందే ఈ నేపథ్యంలో సి ఆర్ పి చవల సతీష్ చొరవతో రాజవొమ్మంగి మండలానికి చెందిన ఉపాధ్యాయులు లక్ష రూపాయలు బాబుకి వైద్య ఖర్చులు నిమిత్తం ఆర్థిక సాయం అందజేశారు.రేవతి కోసూరి వారి వీధిలో సీ ఆర్ టి గా విధులు నిర్వహిస్తున్నారు బాబుకి కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండంతో ఆసుపత్రికి తరలించగా వైద్యులు బాబు మెదడు వాపు వ్యాధితో బాధపడుతున్నట్లు గుర్తించి మెరుగైన వైద్యం కోసం విజయవాడ రెయిన్బో ఆసుపత్రికి తరలించాలని వైద్యులు సూచించారు. బాబుని ఆ ఆసుపత్రి తీసుకువెళ్లగ వైద్య ఖర్చులు నిమిత్తం 15 లక్షలు రూపాయల ఖర్చు అవుతుందని ఆసుపత్రి వైద్యులు తెలియడంతో దీంతో ఏం చేయాలో తెలియని పరిస్థితుల్లో అవి ఇవి తాకట్టు పెట్టి 6 లక్షల రూపాయలను కట్టడం జరిగిందని,ఒక పక్క బాబు ప్రాణాలను కాపాడుకోవాలని మరో పక్క మిగతా డబ్బులు ఎలా కట్టలో తెలియని దయనీయ పరిస్థితిలో ఉన్నారని ఈ విషయం తెలుసుకున్న సి ఆర్ పి సతీష్ మండలంలోని ఉపాధ్యాయులు, స్నేహితులు,బంధువులు ఆర్థిక సహాయంతో విజయవాడ రెయిన్బో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాబు కుటుంబానికి లక్ష రూపాయల నగదు అందజేశారు.

## ప్రశాంతంగా ముగిసిన సబ్సిడీ లోన్ల ఇంటర్వ్యూ లు.....



శింగనమల నియోజకవర్గం / నార్పల ఫిబ్రవరి19 (జనం న్యూస్): నార్పల మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎం పీ డీ వో గంగావతి అధ్యక్షతన రెండు రోజులుగా జరుగుతున్న సబ్సిడీ లోన్ల ఇంటర్వ్యూలు ఏ సమస్యా లేకుండా ప్రశాంతంగా ముగిసాయని ఎం పీ డీ వో తెలిపారు. బీసీ, కమ్మ, కాపు, రెడ్డి, ఈబీసి, శాలివాహన నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి నార్పల మండల వ్యాప్తంగా మొత్తం 54 యూనిట్లు మంజూరు అయిన విషయం తెలిసిందే. అర్హులైన ఔత్సాహికులు మొత్తం 590 మంది ఆన్లైన్ లో లోన్ల కొరకు అప్లై చేసుకోనగా అందులో 428 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారని ఎం పీ డీ వో తెలిపారు. ఈ ఇంటర్వ్యూలకు హాజరైన ఔత్సాహికులు బ్యాంకుల వారిగా స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా కు 159 మంది, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు (నార్పల) కు 64 మంది, యూనియన్ బ్యాంకు కు 45 మంది, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు (గూగూడు)కు 27 మంది, కెనరా బ్యాంకు(వెంకటాంపల్లి)కు 45 మంది, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు (బి.పప్పూరు)కు 43 మంది, బ్యాంకు అఫ్ బరోడా (కేసేపల్లి)కు 42 మంది, కెనరా బ్యాంకు(చియ్యేడు)కు 04 మంది హాజరయారని ఎం పీ డీ వో గంగావతి తెలిపారు. ఆయా బ్యాంకు మేనేజర్లు ఈ ఇంటర్వ్యూలను నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలను నిర్వహించడంలో పంచాయతీ కార్యదర్శి శ్యామల, సచివాలయాల వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఎం పీ డీ వో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## లక్ష్మీ నగర్ , కళ్యాణ్ నగర్ లలో పురోగతి లో ఉన్న రోడ్ల వెడల్పు , సి సి రోడ్ల నిర్మాణం , విద్యుత్ స్తంభాల ఏర్పాటు... జిల్లా అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ...



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 19. పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్, స్థానిక సంస్థలు , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్, ఎఫ్ ఎ సి జె. అరుణ శ్రీ బుధవారం నగరం లోని వివిధ డివిజన్ లను సందర్శించి, పురోగతిలో ఉన్న అభివృద్ధి పనులను పరిశీలించారు. రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని 48, 42, 50 లక్ష్మీ నగర్ , కళ్యాణ్ నగర్ లలో పురోగతి లో ఉన్న రోడ్ల వెడల్పు , సి సి రోడ్ల నిర్మాణం , విద్యుత్ స్తంభాల ఏర్పాటు , నీటి సరఫరా పైప్ లైన్లు , నల్లా కనెక్షన్ పనులను పరిశీలించారు. అలాగే 6, 7 డివిజన్ ల లోని ఐ బి కాలనీ , సప్త గిరి కాలనీ , పవర్ హౌజ్ కాలనీ లలో జరుగుతున్న వరద కాలువ నిర్మాణం తదితర పనులను పరిశీలించారు. అంతకుముందు తిలక్ నగర్ లో మణి చంద్ర మహిళా స్వశక్తి సంఘం బ్యాంక్ లింకేజ్ రుణం పొంది ఎంబ్రాయిడరీ కుట్టు యంత్రాన్ని కొనుగోలు చేసి,ఏర్పాటు చేసుకున్న స్వయం ఉపాధి యూనిట్ ను సందర్శించి నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. అనంతరం మెప్మా ఆర్ పి లతో రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సమావేశం నిర్వహించి, స్వచ్ఛ సర్వేక్షణ్ పౌర స్పందన ( సిటిజెన్ ఫీడ్ బ్యాక్ ) ప్రాధాన్యత వివరించారు. స్వశక్తి మహిళలకు , ప్రజలకు సిటిజెన్ ఫీడ్ బ్యాక్ పై అవగాహన కల్పించి, రామగుండం నగర%శీ% మెరుగైన ర్యాంక్ సాధించడానికి ఆర్ పి లు సహకరించాలని అన్నారు. క్షేత్ర స్థాయిలో వార్డు అధికారులతో సమన్వయంతో పని చేయాలని అన్నారు. అర్హులైన వారిని గుర్తించి కొత్త స్వశక్తి సంఘాలు ఏర్పాటు చేయించాలని అన్నారు.పథకాలపై అవగాహన కల్పించి స్వయం ఉపాధి యూనిట్లు స్థాపించుకునేలా ప్రోత్సహించాలని అన్నారు. తీసుకున్న రుణాలను స్వశక్తి మహిళలు సకాలంలో తిరిగి చెల్లించేలా అవగాహన కల్పించి వడ్డీ మినహాయింపుకు అర్హులయ్యేలా చూడాలని అన్నారు. ఈ సందర్భంగా నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి , ఎస్ ఇ శివానంద్ , ఇ ఇ రామన్ , సానిటరీ ఇన్స్పెక్టర్ లు నాగ భూషణం , కుమార స్వామి , సునీల్ రాథోడ్ , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ , మెప్మా టౌన్ మిషన్ కో ఆర్డినేటర్ మౌనిక , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ , కమ్యూనిటి ఆర్గనైజర్లు పాల్గొన్నారు.



## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, వ్యవసాయ మంత్రి గిరిరాజ్ సింగ్‌ను సంప్రదించి పత్తి కొనుగోలు ప్రారంభించాల్సిందిగా ఆదేశం....

### పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ...



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 19. ఎంపీ వంశీ కృష్ణ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ను కలసి పత్తి కొనుగోలు సమస్య గురించి చర్చించారు.ఈ సమావేశం తర్వాత, కిషన్ రెడ్డి వెంటనే కేంద్ర వ్యవసాయ మంత్రి గిరిరాజ్ సింగ్‌ను సంప్రదించారు, ఆయన కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ లలిత్ కుమార్‌ను తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించి, పత్తి కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన ప్రారంభించాల్సిందిగా సూచించారు.ఈ చర్చలో, ఎంపీ వంశీ కృష్ణ పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి, న్యాయమైన ధరలు, సమయానికి కొనుగోలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని నొక్కి చెప్పారు.రైతులకు న్యాయం జరిగేలా, పత్తి కొనుగోలు వెంటనే ప్రారంభించేందుకు తన వంతు కృషిని కొనసాగిస్తానని ఆయన పేర్కొన్నారు.

# ఆర్ఎస్ఎస్, బిజెపి ఫాసిస్టు, కార్పోరేట్, మతోన్మాద విధానాలను వ్యతిరేకిద్దాం ప్రజాస్వామ్యం, లౌకికవాదం, ఫెడరలిజం లకై పోరాడుదాం...

### సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్...




రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 19. బుధవారం గోదావరిఖని సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ ప్రజా పంథా కార్యాలయంలో ఫిబ్రవరి 28న. న్యూఢిల్లీ కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా హాజరైన సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ మాట్లాడుతూ.."సబ్ కా సాత్, సబ్ కా వికాస్..!" అందరూ సుఖపడాలి నందనందనా...! పది సంవత్సరాలు మోడీ పాలన యొక్క తియ్యని నినాదం. కానీ, వాస్తవానికి అది "కార్పొరేట్ కా సాత్, కార్పొరేట్ కా వికాస్" అని రుజువైంది.మోదీ ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్ ముందు జనవరి 31న. విడుదల చేసిన ఆర్థిక సర్వే పత్రం వెల్లడి చేసిన సమాచారం చూడండి, "కంపెనీల లాభాలు 15 సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. అయితే నిజ వేతనాల్లో పెంపు లేదు". గత సంవత్సరంలో కార్పొరేట్ లాభాలు 22 శాతం పెరిగాయి. ఉపాధి 1.5 శాతం మాత్రమే పెరిగింది. 4000 లిస్టెడ్ కంపెనీల ఆదాయం 6 శాతం పెరిగింది, కానీ, ఉద్యోగులపై జీతభత్యాల వ్యయం 2023లో 17 శాతం ఉండగా, 2024లో 13 శాతానికి తగ్గింది. కాబట్టి, మోడీ పాలన యొక్క ఆర్థిక అభివృద్ధి నమూనా బిలియనీర్లు అతి సంపన్నుల వికాసంకు మాత్రమే, కానీ వ్యవస్థీకృత మరియు అసంఘటిత రంగాల్లో శ్రమించే కోటానుకోట్ల కార్మికుల కోసం కాదనీ, వ్యవసాయ కూలీలు, భూమిలేని పేద రైతులు, చిన్న, సన్నకారు రైతులకు కాదనీ, ఆశా, అంగన్వాడీ, మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు కాదనీ, పేద,దిగువ మధ్యతరగతి వర్గాలకు చెందిన వారు అత్యధిక సంఖ్యలో ఉండే ఎస్టీ, ఎస్సీ, ఓబీసీ వర్గాలకు కాదనీ రుజువైంది. మోడీ దశాబ్దం పైగా పాలనలో అశ్లీలంగా, రోజువారీగా విస్తరిస్తున్న ఆదాయం ధనికులు, పేదల మధ్య సంపద అసమానత విపరీతంగా పెరిగిందని స్పష్టమైంది. "ఆర్ఎస్ఎస్–బీజేపీ యొక్క సబ్కా సాత్, సబ్కా వికాష్ ఆర్థిక అభివృద్ధి నమూనా యొక్క ఆందోళనకరమైన వాస్తవం పరిణామం.ఈ నేపథ్యంలో, సామాన్య ప్రజల జీవన ప్రమాణాలను ప్రతికూలంగా ప్రభావితం చేస్తున్నందున ద్రవ్యోల్బణం, ప్రత్యేకించి ఆహార ద్రవ్యోల్బణం నియంత్రణకు కేంద్ర బడ్జెట్లో కొన్ని నిర్దిష్టమైన చర్యలను ప్రతిపాదిస్తారని ఒక వర్గం ప్రజల్లో అంచనాలు ఉన్నాయి. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల నియంత్రణ, ఉపాధి కల్పన, వ్యవసాయోత్పత్తుల కనీస మద్దతు ధర, సామాన్య పాలక వర్గాల వర్గ స్వభావానికి అనుగుణంగా, ఈ సంవత్సరం విదేశీ, స్వదేశీకి కార్పొరేట్లు పెట్టుబడిదారీ భూస్వాముల బాగుకే అత్యంత ప్రాధాన్యతనిచ్చింది.దాయపు పన్ను చెల్లింపుదారులకు ఉపశమనం కలిగించ వచ్చు, కానీ మన అన్నదాతకు కనీస మద్దతు ధర ఇవ్వడానికి మోడీ పాలన మొండిగా నిరాకరిస్తోంది, కానీ, నితీష్ కుమార్ ప్రభుత్వానికి మాత్రం సిగ్గులేకుండా గరిష్ఠ ఆర్థిక మద్దతు కల్పిస్తోంది..! రాబోయే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బీహార్కు బడ్జెట్లో చాలా ఉదారంగా కేటాయించారు. ఈ చర్య మన దేశ ఫెడరలిజానికి గట్టి దెబ్బ, ఫాసిస్ట్ ఆర్ఎస్ఎస్ పరివార్ శక్తులు మరియు వారి మోడీ–3 ప్రభుత్వం లౌకికవాదంపై దాడులు కొనసాగించడం, మత ధ్రువీకరణను అన్ని విధాలుగా ప్రోత్సహించడం భారతదేశ అస్తిత్వానికే చాలా తీవ్రమైన ముప్పు.ఈ దృక్కోణంతో, మేము 28 ఫిబ్రవరి 2025న ఢిల్లీలో సదస్సు జరుపుతున్నాం. దేశవ్యాప్తంగా విప్లవశ్రేణులంతా హాజరై జయప్రదం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఇంకా ఈ కలపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో తిప్పికొట్టగలదు. శ్రామికవర్గ పార్టీగా, ప్రజల ఐక్యత కోసం కృషి చేయడం మన బాధ్యత. అదే సమయంలో, ప్రజాస్వామ్యం, లౌకికవాదం మరియు సమాఖ్యవాదాన్ని కాపాడేందుకు, మనలాగే సెక్యులరిజం, ప్రజాస్వామ్యం, ఫెడరలిజాన్ని రక్షించాలని కోరుకునే అన్ని శక్తులతో మనం ఏకం కావాలి. అయితే నయా ఉదారవాదానికి వ్యతిరేకంగా నిశ్చయాత్మకమైన, రాజీలేని పోరాటం లేకుండా ఆర్ఎస్ఎస్, బిజెపి హిందూత్వ ఫాసిజానికి వ్యతిరేకంగా విజయవంతమైన, సమగ్రమైన పోరాటం సాధ్యం కాదని జీవితం, వాస్తవికత మరియు చరిత్ర యొక్క విలువైన పాఠాలు చెపుతున్నాయి.సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ ప్రజా పంథా పెద్దపెల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్, అంతర్గాం మండల కార్యదర్శి గుమ్మడి వెంకన్న, జిల్లా నాయకులు గూడూరు వైకుంఠం, మార్త రాములు, గొల్లపల్లి చంద్రయ్య, తీగుట్ల రాములు, తూళ్ల శంకర్, కలువల రాయమల్లు, ధర్మాజీ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## కుంభ మేళాలో పుణ్య స్నానం ఆచరించిన చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు బిజెపి పార్లమెంటరీ పార్టీ విప్ కొండా విశ్వేశ్వర్ రెడ్డి..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):ఈ రోజు ఉదయం చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు బిజెపి పార్లమెంటరీ పార్టీ విప్ కొండా విశ్వేశ్వర్ రెడ్డి కుటుంబ సమేతంగా ప్రయాగ్ రాజ్ లో జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు జరుగుతున్న 144 సంవత్సరాలకు ఒక్క సారి వచ్చే పుష్కరాలలో పాల్గొని పుణ్య స్నానం ఆచరించారు..ఇప్పటికి దాదాపుగా 50 కోట్ల మంది హిందువులు పాల్గొన్నారు అని అన్నారు ..ఆధ్యాత్మిక మరియు సనాతన ధర్మం కాపాడడం కొరకు భారతీయ జనతా పార్టీ నిరంతరము కృషి చేస్తుంది అన్నారు..చేవెళ్ల పార్లమెంట్ ప్రజలు సుఖ శాంతులతో వర్ధిల్లాలి అని కోరుకొన్నారు..

## నెల్లిపాక పీహెచ్సీలో కుక్క కాటుకు అందుబాటులో వేక్సిన్లు.



ఎటపాక (జనం రిపోర్టర్ ):అల్లూరి సీతారామరాజు జిల్లాఎటపాక :మండలం పరిధిలోని నెల్లిపాకగ్రామాలలో వీధి కుక్కల బెడద ఎక్కువయ్యిందని ఇటీవలే నెల్లిపాకలో ఒకే రోజు 9 మందిని పిచ్చి కుక్క దాడి చేసి కరవడంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారని,ప్రజలు ఆందోళను చెందాల్సిన అవసరం లేదని,చింతూరు డివిజన్లో అన్ని పీహెచ్సిలలో కుక్కకాటుకు ఎ.ఆర్.వి ఇంజక్షన్ లు అందుబాటులో ఉన్నాయని ,అలానే పీహెచ్సి నెల్లిపాకలో కూడా అందుబాటులో ఉందని వైద్యం పూర్తిగా అందిస్తారని, కావున మండల ప్రజలు ఆందోళన చెందకుండా వినియోగించు కోవలసిందిగా వైద్యాధికారి డా. ప్రత్యూష్ ప్రకటన ద్వారా తెలియజేశారు.

## ఎల్లమ్మ, మైసమ్మ దేవతల విగ్రహ ప్రతిష్ఠాపన లో జడ్పీ చైర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డి తో పాటు జ్యోతి భీమ్ భరత్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : మొయినాబాద్ (జనం రిపోర్టర్ ):మొయినాబాద్ మండలం అమ్డాపూర్ గ్రామంలో అత్యంత వైభవంగా జరుగుతున్న శ్రీశ్రీశ్రీ రక్త మైసమ్మ ఎల్లమ్మ దేవతల విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన జడ్పీ చైర్ పర్సన్ శ్రీమతి సునీత మహేందర్ రెడ్డి మరియు రంగా రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్ .....అనంతరం జ్యోతి భీమ్ భరత్ మాట్లాడుతూ...ఈ నూతనంగా నిర్మించిన దేవాయలంలో శ్రీ శ్రీ శ్రీ ఎల్లమ్మ, మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ గ్రామ ఆడబిడ్డలు, వివిధ గ్రామాల నుండి వచ్చిన ఆడబిడ్డలు బోనాల కార్యక్రమం చాలా అంగరంగ వైభవంగా నిర్వహించారు అమ్మవారి దీవెనల కోసం బోనమెత్తే ప్రతి ఆడబిడ్డ హిందూ సంస్కృతికి నిజమైన వారసురాలు అని అన్నారు. అమ్మవారి చల్లని చూపు ప్రజల అందరిపై తప్పక ఉంటుందని పేర్కొన్నారు. ఎల్లమ్మ మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొనడం పట్ల చాలా సంతోషంగా ఉందని అన్నారు ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నానని అన్నారు. తెలంగాణ సంస్కృతీసంప్రదా యాలకు ప్రతీక అయిన వన దేవతల పండుగల విశిష్టతను భావితరాలకు అందజేయాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు అనంతరం అన్నదాన కార్యక్రమంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్లు మాజీ ఎంపీటీసీ లు , ప్రజా ప్రతినిధులు మాజీ చైర్మన్లు మహిళా నాయకురాళ్ళు మరియు అన్ని అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు........



## చత్రపతి శివాజీ మహారాజ్ శోభాయాత్రను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన వికారాబాద్ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి:(జనం రిపోర్టర్ ):చత్రపతి శివాజీ మహారాజ్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలని వికారాబాద్ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్అన్నారు. ఈరోజు చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా వికారాబాద్ పట్టణంలో నిర్వహించిన శోభాయాత్రను చిగుళ్లపల్లి మంజుల రమేష్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ శోభాయాత్రలో శివాజీ యువసేన, హిందూ బంధువులు అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు.



## డిజెఎఫ్ పెద్దపల్లి జిల్లా ప్రెస్ క్లబ్ కార్యవర్గ ఎన్నిక....



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం: ఫిబ్రవరి 19.పెద్దపల్లి జిల్లా కేంద్రంలో డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కమాన్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యుల ఎన్నిక ప్రక్రియ, బుధవారం స్థానిక డిజెఎఫ్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించడం జరిగిందని డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు కల్లెపల్లి కుమార్ తెలిపారు. ఈ నియామకం జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు మోటపలుకుల వెంకట్ ఆదేశాల మేరకు జరిగాయని తెలిపారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా తాండ్ర శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా వెన్నంపల్లి శ్రీనివాస్, కోశాధికారిగా కల్లెపల్లి సతీష్, లీగల్ అడ్వైజర్ గా సంద మొగిలి, సలహాదారుడుగా రమేష్ నియామకం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా డిజెఎఫ్ పెద్దపల్లి జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తాండ్ర శ్రీనివాస్ మాట్లాడుతూ... జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పైన అలుపెరుగని పోరాటం చేస్తామని, జర్నలిస్టుల హక్కులను సాధించడానికి కృషి చేస్తామని, ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులను ఏర్పాటు చేసి జర్నలిస్టులకు మెరుగైన నాణ్యమైన శిక్షణ అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి సబితం లక్ష్మణ్, డిజెఎఫ్ జిల్లా అధ్యక్షులు కల్లేపల్లి కుమార్, ఉపాధ్యక్షులు కన్నూరి రాజు, ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్, కోశాధికారి రమేష్, మహిళా విభాగం అధ్యక్షురాలు రజిత, పద్మ, ప్రచార కార్యదర్శి కన్నం అవినాష్, సమన్వయ కమిటీ వైస్ చైర్మన్ చాట్ల ఆశాద్రి, తదితరులు పాల్గొన్నారు.

## భూ సేకరణకు రైతులు సహకరించాలి

## రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం వందశాతం అండగా ఉంటుంది భూములు కోల్పోయే రైతులకు తగిన పరిహారం అందిస్తాం




వనపర్తి జిల్లా ప్రతినిధి(జనం రిపోర్టర్ ):మక్తల్ - పేట- కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా చేపడుతున్న భూసేకరణ సర్వే కు రైతులు పూర్తిస్థాయిలో సహకరించాలని మక్తల్ నియోజవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కట్టా సురేష్ గుప్తా, మండల అధ్యక్షులు గణేష్ కుమార్, సీనియర్ నాయకులు చంద్రకాంత్ గౌడ్, టౌన్ ప్రెసిడెంట్ ఏ రవికుమార్, సూచించారు. ఎమ్మెల్యే నివాసంలో చేపట్టిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ,నారాయణ పేట్ జిల్లా వాసుల దశాబ్దాల కళ అయిన 69 జీవోను సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంబడే మక్తల్ పేట కొడంగల్ ఎత్తిపోతల పథకంగా నామకరణం చేస్తూ ఈ పథకానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారని తెలిపారు. మక్తల్ ప్రాంతం నుంచే నీటిని ఎత్తిపోసి మక్తల్ పరిధిలోని జక్లేర్, గుడిగండ్ల, ఉట్కూరు మండలం తో పాటు నారాయణపేట, కొడంగల్ నియోజకవర్గాలకు ఈ పథకాన్ని రూపొందించారని అన్నారు. అయితే రాజకీయ విపక్షాలు దురుద్దేశంతో రైతులను రెచ్చగొట్టి భూసేకరణ అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నాయని, వారి ఉచ్చులో రైతులు పడవద్దని సూచించారు. ప్రస్తుతం సర్వే జరుగుతుందని, ఈ సర్వే జరిగితేనే ఎవరి పొలాలు కోల్పోతాయో తెలుస్తుందని, ఈ సర్వే ని అడ్డుకోవద్దని సూచించారు. భూములు కొల్పోయే రైతులకు వంద శాతం కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, రైతులకు నష్టపరిహారం అందించేందుకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి గారు ప్రభుత్వంతో కొట్లాడి నిధులు మంజూరు చేయిస్తారని హామీ ఇచ్చారు. వేల ఎకరాలకు సాగునీరు అందించే మక్తల్ పేట కొడంగల్ ఎత్తిపోతల పథకానికి రైతులు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పంచలింగాల నగేష్, గద్వాల రవికుమార్, బోయ నరసింహ, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## పొన్నూరు లేబర్ ఆఫీస్ ఆకస్మిక తనిఖీ.



పొన్నూరు(జనం రిపోర్టర్ ):గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని కార్మిక శాఖ కార్యాలయాన్ని బుధవారంలేబర్ డిపార్ట్మెంట్ డిప్యూటీ కమిషనర్ ఏ.గాయత్రీ దేవి ఆకస్మిక తనిఖీ చేశారు. కార్యాలయంలో పలు రికార్డులు పరిశీలించారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కార్యాలయాన్ని పరిశుభ్రంగా ఉంచేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ -శ్రమ కార్డులు నమోదు పెంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్మిక శాఖ అధికారిణి వి. సాయి జ్యోతి, సిబ్బంది పాల్గొన్నారు.

## మన రాష్ట్ర మాల కార్పొరేషన్ చైర్మన్ .మరియు జనసేన పార్టీ నాయకులు శ్రీ పెదపూడి విజయ్ , మన అనంతపురం జిల్లాకు విచ్చేసిన సందర్భంగా




సింగనమల నియోజకవర్గం (జనం రిపోర్టర్ ):జనసేన పార్టీ తరఫున మర్యాదపూర్వకంగా కలిసి హార్థిక శుభాకాంక్షలు తెలపడం జరిగింది. మన నియోజకవర్గంలోని బడుగు. బలహీనవర్గాల స్థితిగతులు గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది .ఈ కార్యక్రమంలో సింగనమల నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త సాకే మురళీకృష్ణ.జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి చొప్పా చంద్రశేఖర్ . సంయుక్త కార్యదర్శి పురుషోత్తం రెడ్డి. మండల కన్వీనర్ ఎర్రి స్వామి. మరియు నాయకులు సాయి. మధు. అశోక్.సోమశేఖర్.భరత్ తదితరులు పాల్గొనడం జరిగింది...

## ఆలపాటి విజయం.. కూటమి లక్ష్యం



రేపల్లె , (జనం రిపోర్టర్ ):ఆలపాటి విజయం కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవికుమార్, జిల్లా ఇన్చార్జి మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం పట్టణంలోని వీరవల్లి కోటయ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన పట్టబద్రుల విస్తృత స్థాయి సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ సమావేశానికి టిడిపి జిల్లా రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి బలపరిచిన ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ అభ్యర్థి ఆలపాటి రాజాను అఖండ మెజారిటీతో గెలిపించేందుకు పార్టీ శ్రేణులు సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడటానికి గ్రాడ్యుయేట్లు, విద్యావంతులు, మేధావులు ప్రత్యేక చొరవతో పని చేశారని కొనియాడారు. సామాజిక అభివృద్ధి గ్రాడ్యుయేట్లతోనే సాధ్యమన్నారు. కూటమి పార్టీల శ్రేణులు కూడా నిరంతరం గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటును ఆలపాటికి వేసేలా అవగాహన కల్పిస్తూ ప్రచారం నిర్వహించాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమం అభివృద్ధి ప్రధాన అజెండాగా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారని తెలిపారు. ఉద్యోగులకు ప్రతి నెల జీతం, పించన్లు, రోడ్ల నిర్మాణం, ఉచిత గ్యాస్. ఇలా అనేక సంక్షేమ పథకాలను అందజేస్తున్నారని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు పరుస్తామని చెప్పారు. త్వరలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామని, 20 లక్షల ఉద్యోగాలు లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. వైజాగ్ లో టీసీఎస్ కంపెనీ తీసుకు వచ్చి 10 వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించే బాధ్యత తీసుకున్నామన్నారు. గత ప్రభుత్వ అనుభవ రాహిత్యం, అహంకారంతో రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారు అని ధ్వజమెత్తారు. అరాచక పాలనా నుండి ప్రజలు కూటమిని గెలిపించారని చెప్పారు. సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తామన్నారు. వచ్చే జూన్ నుండి తల్లికి వందనం ఇస్తామని హామీ ఇచ్చారు. రాజధాని అమరావతి పూర్తి చెయ్యటానికి ప్రత్యేక నిధులు తీసుకువచ్చామన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తూ..సంక్షేమం కుడా అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్కు ఘనవిజయం చేకూర్చాలని కోరారు.,బాపట్ల శాసనసభ సభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ, మంత్రి సోదరులు అనగాని శివప్రసాద్. డాక్టర్ మధు సూదన ప్రసాద్, మంత్రి వ్యక్తిగత సహాయకులు ధర్మతేజ, టిడిపి నాయకులు వెనిగళ్ళ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ సహకారంతో ఉచిత కొట్టు శిక్షణ పూర్తి చేసుకున్న 105 మంది మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి:(జనం రిపోర్టర్ ): వికారాబాద్ ఎస్సీ కార్పొరేషన్ సహకారంతో ఉచితంగా మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి 105 మంది ఎస్సీ మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహిళలు ఆదర్శంగా ఉండాలంటే వారికి ఇంటిలోనే ఉంటూ ఇంటి పని వంట పని చేసుకుంటూ వారికి ప్రభుత్వం ద్వారా మహిళలకు కుట్టు మిషన్లు అంజి వాళ్ళని ఆలోచన చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని అన్నారుచేనుకోవాలని ఉద్దేశంతో కుట్టు మిషన్ల శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వారికి ప్రభుత్వం ద్వారా కుట్టు మిషన్లు అందించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే మహిళలలోను ముందంజలో ఉండేందుకు వారికి కావలసిన సదుపాయాలను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం లోని ఉన్నటువంటి అమ్మ సోనియా గాంధీ ఆదేశాల మేరకు మహిళలను అందర్నీ వారికి కావలసిన సదుపాయాలను అందించాలని సోనియాగాంధీ ఆదేశాల మేరకు ఈరోజు వికారాబాద్ జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వారికి కుట్టుమిషన్లు అందజేసిన ఘనత సోనియాగాంధీ అని అన్నారు.



## రాయి కోడ్ లో ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



వనపర్తి జిల్లా ప్రతినిధి(జనం రిపోర్టర్ ):నారాయణపేట జిల్లా నర్వ మండల పరిధి లోని రాయికోడ్ గ్రామంలో బుధవారం బహుజన చక్రవర్తి ఛత్రపతి చత్రపతి శివాజీ మహారాజ్ 398వ జయంతి వేడుకలను ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నాయకులు శివాజీ మహారాజ్ చిత్రపటానికి అభిషేకం చేసి పూలమాలలు నివాళులు అర్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం లో పలువురు మాట్లాడుతూ శివాజీ చరిత్రను తెలిపారు.శివాజీ మహారాజ్ చరిత్రను, వాస్తవాలను సమాజానికి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.శివాజీ మహారాజ్ లాంటి మహనీయుల మార్గంలో నడుస్తూ బహుజన సమ సమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు శ్రీనివాస్ రెడ్డి,కే ఎ న్ స్వామి ,నారాయణ రెడ్డి, ఆంజనేయులు గౌడ్,సత్యా రెడ్డి,గొల్ల మల్లేష్,ముఖ్య అతితులు మరికల్ ఖండా రవి,ఉపాధ్యాయులు రఘు వర్మ గౌడ్ అంబేద్కర్ యువజన స్కంఘం గ్రామ అధ్యక్షుడు మల్లన్ కోటి శంకర్,మాజీ కధ్యక్షుడు కే శ్రీనివాసులు,యన్ వెంకటేష్,శేఖర్ యాదవ్,పి అంజి,ఘని,ఖాజా,శివాజీ కమిటీ స్కభ్యులు కృష్ణయ్య,పి రవి,జి భీమేష్,నర్సన్ గౌడ్,వెంకటేష్ గౌడ్,ఫషియొద్దీన్, సందీప్ ఇతర యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలి.....

### ఫిబ్రవరి20న చలో హైదరాబాద్, మహా ధర్నా ను జయప్రదం చేయండి....

### బి అశోక్. సీపీఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ మంథని డివిజన్ కార్యదర్శి...

రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 19.బుధవారం 8వ కాలనీ పట్టణంలో వివిధ కాంట్రాక్టు సెక్షన్లలో సీపీఐ,ఎం ఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో జరిగే చలో హైదరాబాద్, మహా ధర్నా ను విజయవంతం చేయాలని, కోరుతూ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.ఎన్నికల ముందు కాంగ్రెస్ రేవంత్ ప్రభుత్వం ప్రజలకు కార్మికుల కు ఇచ్చిన 420 వాగ్దానాలను, 6 గ్యారంటీ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, ఫిబ్రవరి 20న. హైదరాబాదులో నిర్వహించే భారీ ప్రదర్శన, మహా ధర్నా కు భారీ ఎత్తున ప్రజలు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని, సిపిఐ, ఎం-ఎల్ న్యూ డెమోక్రసీ మంథని డివిజన్ కార్యదర్శి బి అశోక్. పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం పేదలందరికీ పక్కా గృహాలు, వ్వాలని డిమాండ్ చేశారు.నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని,వైద్య సమస్య పరిష్కరించాలని, కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ, ఎం-ఎల్ న్యూ డెమోక్రసీ ఐఎఫ్టియు నాయకులు సిహెచ్ దుర్గేష్, రాజబాబు, చింతల లింగయ్య శంకరమ్మ , లక్ష్మి, రజిత, సుభద్ర లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల నుండి కొనుగోలు చేసిన కందులకు నగదును తక్షణమే రైతు ఖాతాలో జమ చేయండి సి మల్లికార్జున



సింగనమల(జనం రిపోర్టర్ ):జిల్లా రైతు సంఘం ప్రధానకార్యదర్శిఆంధ్రప్రదేశ్ రైతు సంఘంజిల్లాసమితి ఆధ్వర్యంలో ఈరోజు కలెక్టర్ కార్యాలయం నందు రైతులు కొనుగోలుకు కేంద్రాల్లో అమ్మిన కందులకు నగదును రైతుల ఖాతాలో జమ చేయాలని జిల్లా కలెక్టర్ గారికి జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి సి. మల్లికార్జున, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు డి చిన్నప్ప యాదవ్ ,జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు పి రామకృష్ణ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం అందించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి సి. మల్లికార్జున మాట్లాడుతూ, జిల్లాలో కంది పంటనుమంచిదిగుబడి ఆశించి రైతులు సాగు చేస్తే కనీసం 6,7 రావాల్సిన దిగుబడి కేవలం ఒకటి,రెండు క్వింటాళ్లు రావడం జరిగింది అందువలన రైతులు పెట్టిన పెట్టుబడి రాక అప్పుల పాలై గిట్టుబాటు ధర లేక నష్టపోవడం జరుగుతున్నది ప్రభుత్వం 7550 కంది పంటకు మద్ధతు ధర ప్రకటిస్తే ఏ మూలకు సరిపోవడం లేదు అందుకే 2450 బోనస్ ప్రకటించి రైతులకు క్వింటాకు 10,000 ప్రకారం అందించాలి. అప్పుడే రైతులకి న్యాయం జరిగేది జిల్లాలో దాదాపుగా 50000 హెక్టార్లల లో కందిపంటసాగుచేసిన చీడపీడలతో వర్షాభావంతో పూత పింద రాలిపోయి రైతులు పెట్టిన పెట్టుబడి కూడా రాక ఇబ్బంది పడుతున్నారు, అందుకోసం మార్కెపెడ్ ద్వారా కొనుగోలు చేసిన కందులకు తక్షణమే రైతుల ఖాతాలోనగధు జమ చేయాలి అని కలెక్టర్ దృష్టికిమద్యాహ్నాము 2గంటలకుసమస్యను తీసుకుపోగా అక్కడ ఉండే జిల్లా అధికారులకుమార్క్ పెడ్ అధికారులు 4:30 గంటలకు కలెక్టర్ గారి కార్యాలయం దగ్గరికి వారిని రమ్మని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగినది. వారితో మాట్లాడి రైతులకు నగదును జమ చేసే విధంగా ఆదేశిస్తామని జిల్లా రైతు సంఘం కమిటీకి హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం నాయకులు మధు యాదవ్, శ్రీకాంత్ ,ఏఐవైఫ్ జిల్లానాయకులు,ధను, అశోక్, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

## సంగం డెయిరీ ఉత్పత్తులను దశ దిశలా విస్తరిస్తాం. చైర్మన్ ధూళిపాళ్ల.



పొన్నూరు (జనం రిపోర్టర్ ):సంగం డెయిరీ ఉత్పత్తులను ఉభయ తెలుగు రాష్ట్రాలలో మరింత విస్తృత పరుస్తామని సంగం డెయిరీ చైర్మన్, పొన్నూరు శాసనసభ్యుడు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పేర్కొన్నారు. దేవరపల్లి లో సంగం డెయిరీ ఉత్పత్తుల ఫ్యాక్టరీకి బుధవారం ఆయన భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ 1977 సంవత్సరంలో సంగం డెయిరీ ప్రారంభించడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పాడి రైతుల సహకారంతో నాటి నుండి నేటి వరకు నాణ్యమైన రుచికరమైన పాల పదార్థాలు ప్రజలకు అందుబాటులో ఉండే ధరలతో అందిన అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రొడ్యూసర్ లిమిటెడ్ ఉత్పత్తులను విస్తరించడానికి ఉభయ తెలుగు రాష్ట్రాలలో మిర్యాలగూడ ఫ్యాక్టరీని ఏర్పాటు చేశామని అదే విధంగా ఉభయ గోదావరి జిల్లాలలో ఉత్తరాంధ్ర జిల్లాకు పాడి రైతులకు వినియోగదారులకు ఉత్పత్తుల అందించటానికి దేవరపల్లిలో ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడానికి భూమి పూజ చేసినట్లు ఆయన తెలిపారు.

## నాయి బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ ను సందర్శించిన ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ కమిటీ చైర్మన్



బుక్కరాయసముద్రం మండలం(జనం రిపోర్టర్ ): నియోజకవర్గం లోని బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో గల నాయి బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ ను ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ కమిటీ చైర్మన్ రుద్రకోటి సదాశివం. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆంధ్ర ప్రదేశ్ నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ కమిటీ స్టేట్ డైరెక్టర్స్ ఆదినారాయణ, కొండన్న, తదితర మండలాల నాయి బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఈనెల ఏడవ తారీఖున శింగనమల మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబానికి బాసటగా నాయి బ్రాహ్మణ సంఘం ఉంటుందని వారి కుటుంబానికి భరోసా ఇచ్చారు. నాయి బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ ద్వారా సంఘ మీటింగ్లు, నాయి బ్రాహ్మణ సంఘ పిల్లల ఫంక్షన్లు, సంఘ సమస్యల సమీక్ష తదితర అంశాలను నిర్వహించుకోవచ్చు అని రాష్ట్ర డైరెక్టర్ ఆదినారాయణ తెలిపారు. పెండింగ్ లో ఉన్న నాయి బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, పార్లమెంట్ ఎంపీ తో మాట్లాడామని, వారు సానుకూలంగా రాష్ట్ర నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ కమిటీ చైర్మన్ రుద్రకోటి సదాశివం తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న కమ్యూనిటీ హాల్ల పరిష్కారం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చించి పరిష్కార దిశగా కృషి చేస్తానని తెలిపారు. ఫిబ్రవరి ఏడవ తారీఖున బండమీద పల్లి గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన నాయిబ్రాహ్మణ వ్యక్తి కుటుంబానికి సంబంధించిన వారు నాయి బ్రాహ్మణ చైర్మన్ కి తమని ఆదుకోవాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నాయి బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు, నాయి బ్రాహ్మణులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తోట లక్ష్మమ్మ సంవత్సరికం సందర్భంగా నిరుపేదలకు భోజనం పంపిణీ



పొదిలి (జనం రిపోర్టర్ ):దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివాహాది శుభకార్యాలయాలలో మిగిలిన భోజనాన్ని నిరుపేదలకు పంపిణీ చేస్తున్న విషయం తెలిసి ఈరోజు పొదిలి పెట్రోల్ బంకు ఫస్ట్ లైన్లో ఉన్న తోట శ్రీనివాసులు వారి శ్రీమతి పద్మావతి గార్లు ఈరోజు వారి పెద్దలు తోట లక్ష్మమ్మ సంవత్సరికం సందర్భంగా భోజనం వసతి కల్పించి ఈ కార్యక్రమంలో మిగిలిన భోజనాన్ని వృధా పడేయకుండా ఫౌండేషన్ కి అందజేయడం జరిగింది ఈ భోజనాన్ని ఫౌండేషన్ నిర్వాహకులు పొదిలి కాలేజ్ రోడ్డులోని శ్రీపతి నగర్ లో పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫౌండర్ నరసింహారావు, ఆంజనేయులు, రాధా పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ ను సందర్శించిన ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ కమిటీ చైర్మన్



బుక్కరాయసముద్రం మండలం(జనం రిపోర్టర్ ): అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం లోని బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో గల నాయి బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ ను ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ కమిటీ చైర్మన్ రుద్రకోటి సదాశివం. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆంధ్ర ప్రదేశ్ నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ కమిటీ స్టేట్ డైరెక్టర్స్ ఆదినారాయణ, కొండన్న, తదితర మండలాల నాయి బ్రాహ్మణ



సంఘ అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఈనెల ఏడవ తారీఖున శింగనమల మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబానికి బాసటగా నాయి బ్రాహ్మణ సంఘం ఉంటుందని వారి కుటుంబానికి భరోసా ఇచ్చారు.

## వెంకటేష్ మృతి పట్ల సంతాపం తెలియచేసిన బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు.



బాపట్ల జిల్లా(జనం రిపోర్టర్ ):దేశ సేవలో మరువలేని త్యాగంతో నేను సైతం అంటూ ముందుకెళ్లి అసువులు బాసిన పిట్టల వాని పాలెం గౌడ పాలెం కు చెందిన సైనికుడు పరిశా వెంకటేష్ అమరుడుగా నిలిచారని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. చిన్న వయసులోనే దేశ సేవలో అంకితమై పనిచేయటం గర్వ కారణమని తెలిపారు. రాజస్థాన్ లో బాధ్యతలు నిర్వర్తిస్తూ విధి నిర్వహణలో అనుకోని సంఘటనలో మృత్యువాత పడటం బాధ కలిగిస్తుందన్నారు. వెంకటేష్ సోదరుడు కూడా సైన్యంలో పనిచేస్తూ ఆ కుటుంబం సేవకు పునరంకితమై పనిచేస్తుందని తెలిపారు. మంచి భవిష్యత్తు ఉన్న వెంకటేష్ ను కోల్పోవడం విచారకరమన్నారు. వెంకటేష్ మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.ఆ కుటుంబానికి అన్ని విధాల ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు.

## పరిమితికి మించి టికెట్లను ఎందుకు అమ్మారు



న్యూఢిల్లీ : పరిమితికి మించి టికెట్లను ఎందుకు అమ్మారు ? అని కేంద్రం, భారత రైల్వే ను ఢిల్లీ హైకోర్టు ప్రశ్నించింది. ఢిల్లీలోని రైల్వేస్టేషన్‌లో జరిగిన తొక్కిసలాటకు సంబంధించి కేంద్రం, భారత రైల్వేపై బుధవారం ఢిల్లీ హైకోర్టు తీవ్రంగా స్పందించింది. పరిమితికి మించి టికెట్లను ఎందుకు అమ్మారు ? అని ప్రశ్నించింది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు నివారించేందుకు భద్రత చర్యలు, రైలు బోగీల్లో ప్రయాణికుల సంఖ్యను పరిమితం చేసే నిబంధనల అమలు కోరుతూ దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. కుంభమేళాకు ప్రయాణికులు పోటెత్తడంతో గతవారం న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాట చోటుచేసుకున్న విషయం విదితమే. 14వ నంబరు ప్లాట్‌ఫాంపై ప్రయాగ్‌రాజ్ ఎక్స్‌ప్రెస్ నిలిచి ఉండడంతో యాత్రికులు అక్కడకు చేరుకున్నారు. స్వతంత్ర సేనాని ఎక్స్‌ప్రెస్, భువనేశ్వర్ రాజధాని ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆలస్యం కావడంతో వాటి కోసం వచ్చిన ప్రయాణికులు అదే సమయంలో 12, 13, 14 నంబరు ప్లాట్‌ఫాంలపై ఉన్నారు. దీంతో ఒక్కసారిగా అక్కడ రద్దీ పెరిగిపోయి తొక్కిసలాటకు దారితీసింది. ఈ ఘటనలో 18 మంది మరణించగా, చాలామంది గాయపడ్డారు.

## విద్యను నిర్లక్ష్యం చేస్తున్న యోగి ఆదిత్యనాథ్



లక్నో : ఉత్తరప్రదేశ్ సిఎం యోగి ఆదిత్యనాథ్ విద్య పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని సమాజ్‌వాది పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ విమర్శించారు. యుపి అసెంబ్లీలో అవధి, బ్రజ్, భోజ్‌పురి, బుందేలి, ఆంగ్లభాషలు అనువాదంలో అందుబాటులో ఉన్నాయి. ఈ భాషలకు తోడు ఉర్దూని కూడా అనువాద భాషలో చేర్చాలని ఎస్‌పి పార్టీ డిమాండ్ చేస్తోంది. ఈ డిమాండ్‌పై ఉత్తరప్రదేశ్ సిఎం యోగి ఆదిత్యనాథ్ అసెంబ్లీలో మండిపడ్డారు. ఎస్‌పి డిమాండ్‌ను ఖండిస్తున్నట్లు యోగి చెప్పారు. మౌల్వీలను తయారుచేయడానికే ఎస్‌పి పార్టీ ఉర్దూని ప్రోత్సహిస్తుందని ఆయన విమర్శించారు. యుపి సిఎం వ్యాఖ్యలపై ఎస్‌పి చీఫ్ అఖిలేష్ యాదవ్ ఫైర్ అయ్యారు. విద్యను, రాష్ట్ర ప్రగతిని యోగి ఆదిత్యనాథ్ నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన ఆరోపించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'భాష పట్ల కానీ.. రాష్ట్ర ప్రగతి పట్ల కానీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తనకేమీ సంబంధం లేదన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఉదాహరణకు దేశవ్యాప్తంగా 11 లక్షల ప్రాథమిక పాఠశాలలు మూతపడ్డాయి. వాటిల్లో ఎక్కువశాతం యుపిలోనే మూతబడ్డాయి. మూతబడిన పాఠశాలల్లో ఎన్ని ఇంటర్మీడియట్ పాఠశాల్ని తెరిచారు? వీటిల్లో పాలిటెక్నిక్ అయినా, ఐటిఐ, ఇంజనీరింగ్ అయినా ప్రభుత్వం ఎన్నింటి పట్ల శ్రద్ధతీసుకుంటుంది? విద్య నాణ్యతలను ఎలా మెరుగుపరిచారు? వంటి విషయాలకు సంబంధించి ఎప్పటికప్పుడు నివేదికలు అందుబాటులో ఉన్నాయి' అని ఆయన అన్నారు. కాగా, యుపి సిఎం కావాలనే హిందూ- ముస్లిం సబ్జెక్ట్‌గా మార్చారని ఎస్‌పి నేత మాతా ప్రసాద్ పాండే ఆరోపించారు. 'మేం విధాన సభలో ఆంగ్ల భాష ప్రవేశాన్ని వ్యతిరేకిస్తున్నాము. ఇతర భాషల మాదిరిగానే ఉర్దూని కూడా అనువాద భాషలలో చేర్చాలని డిమాండ్ చేస్తున్నాయి. ఉర్దూ కూడా ఇతర భాషల మాదిరిగానే మరో భాష అంతే. అసెంబ్లీలో హిందూ- ముస్లిం అజెండాను ముందుకు తీసుకెళ్లడానికే సిఎం యోగి ఆదిత్యనాథ్ వ్యాఖ్యానించినట్లు స్పష్టంగా తెలుస్తుంది' అని మాతా ప్రసాద్ పాండే అన్నారు.

## ఈశాన్య భారతంలోని 13 రాష్ట్రాలకు భారీ వర్ష సూచన



బంగాళాఖాతంలో ఏ?ర్పడిన తుఫాను కారణంగా ఈశాన్య భారతంలోని 13 రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. ఐఎండి (భారత వాతావరణశాఖ) తెలిపిన వివరాల ప్రకారం ఫిబ్రవరి 19న నాగాలాండ్ అస్సాం, మేఘాలయ రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఫిబ్రవరి 21న ఈశాన్య రాష్ట్రాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ అంచనా వేసింది. అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయ, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపుర, హిమాలయ,పశ్చిమబెంగాల్, సిక్కిం తదితర రాష్ట్రాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. పశ్చిమ బెంగాల్‌లోని పలు జిల్లాలలో వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఫిబ్రవరి 23, 24 తేదీల్లో బీహార్‌లోని 16 జిల్లాల్లో ఉరుములతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఇక దేశ రాజధాని ఢిల్లీలో బుధవారం, గురువారం ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉంది. ఫిబ్రవరి 19, 20 తేదీలలో రాజస్థాన్, పంజాబ్, హర్యానా, పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ పేర్కొంది.

## ఏ ఒక్క రైతూ సంతోషంగా లేడు : వైఎస్.జగన్




గుంటూరు : 'కూటమి ప్రభుత్వంలో ఏ ఒక్క రైతూ సంతోషంగా లేడు ' అని వైసిపి అధినేత జగన్ విమర్శించారు. బుధవారం గుంటూరులోని మిర్చి యార్డు రైతులను జగన్ కలిశారు. వారి కష్టనష్టాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జగన్ మీడియాతో మాట్లాడుతూ . కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు చాలా కష్టాలు పడుతున్నారని అన్నారు. ఏ ఒక్క రైతూ సంతోషంగా లేడని చెప్పారు. ఏ పంటకూ గిట్టుబాటు లేకుండా పోయిందని, దీంతో రైతులు బతికే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కూటమి ప్రభుత్వం రైతుల పాలిట శాపంగా మారిందని విమర్శించారు. తమ హయాంలో.. రైతులు నష్టపోకుండా గిట్టుబాటు ధర కల్పించామని జగన్ అన్నారు. రూ.21 వేల నుంచి రూ. 27 వేల వరకు వచ్చేదని చెప్పారు. పెట్టుబడి సాయం చేసి రైతులకు అండగా నిలిచామన్నారు. వైసిపి హయాంలో రైతే రాజు కానీ, కూటమి ప్రభుత్వం రైతును దగా చేసిందని ఎద్దేవా చేశారు. ఈ ప్రభుత్వం పెట్టుబడి సాయం ఇవ్వలేదనీ, రైతులకు సున్నా వడ్డీ రాని పరిస్థితి నెలకొందని అన్నారు. మిర్చి రైతుల అవస్థలను చంద్రబాబు ఏమాత్రం పట్టించుకోవడం లేదని జగన్ ధ్వజమెత్తారు. రైతులు పండించిన పంటను కూడా అమ్ముకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. మిర్చి పంటకు కనీసం రూ.11 వేలు కూడా గిట్టుబాటు ధర లేదని, ఆర్బీకే వ్యవస్థలను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. ఈ ఏడాది దిగుబడి కూడా బాగా తగ్గిపోయిందన్నారు. రైతులను దళారీలకు అమ్మేసే పరిస్థితి కనిపిస్తోందని, ఎరువులను బ్లాక్‌లో కొనాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. చంద్రబాబు ఇప్పటికైనా కళ్లు తెరవాలని జగన్ అన్నారు. రాబోయే రోజుల్లో రైతులకు అండగా వైసిపి ఉద్యమిస్తుందని వైఎస్ జగన్ తెలిపారు.

# సిరుల చీపురు

### గిరిజనులకు వరంలా మారిన కొండ చీపుర్ల సాగు
### ఏజెన్సీలో సుమారు 1,000 ఎకరాల్లో పంట
### ఎకరానికి 2 వేల చీపురు కట్టల వరకు తయారీ
### ఏటా రూ. లక్ష వరకు ఆదాయం



పాడేరు: మనం ఇళ్లలో వాడే చీపురు పంట గిరిబిడ్డలకు జీవనాధారం. ఏజెన్సీలోని హుకుంపేట, డుంబ్రిగుడ, పెదబయలు, మంచంగిపుట్టు, అరకులోయ, జి.మాడుగుల, పాడేరు, సీతంపేట, కురుపాం, గుమ్మలక్ష్మీపురం, సాలూరు, పార్వతీపురం తదితర ప్రాంతాల్లో వేల కుటుంబాలు చీపురు పంటను సాగుచేస్తూ ఉపాధి పొందుతున్నాయి. పూర్వం దట్టమైన అడవుల్లో మాత్రమే కనిపించే కొండచీపురు మొక్కలు నేడు మన్యం అంతా విస్తరించాయి. కొండపోడు, మెట్ట భూముల్లో గిరిజనులు చీపురు పంటను సాగుచేస్తున్నారు. డిసెంబర్, జనవరి నెలల్లో ఈ పంట చేతికి వస్తుంది. చీపురు గడ్డి శాస్త్రీయనామం "థైసెలోలెనా మాక్సిమా' ఈ మొక్కలు హిమాలయాల్లోని ఎత్తయిన ప్రాంతాలు, దేశంలోని తూర్పు, ఈశాన్య ప్రాంతంలో ఎక్కువగా కనిపిస్తాయి. మన ప్రాంతానికి దీన్ని వలస మొక్కగా చెప్పవచ్చు.

### చీపురుతో స్వయం సమృద్ధి

కొండచీపుర్లకు దేశవ్యాప్తంగా ఆదరణ ఉంది. ప్రస్తుతం చీపురు పంట దిగుబడికి రావడంతో పుల్లలను సేకరిస్తున్న గిరిజనులు వాటిని బాగా ఎండబెట్టి, కట్టలు కట్టి మండల కేంద్రాలు, వారపుసంతల్లో అమ్ముతున్నారు. చీపురు కట్టల తయారీలో గిరిజన కుటుంబాలు ఇంటిల్లిపాదీ కష్టపడతాయి. మహిళలు కూడా చీపురు సేకరణ, కట్టలు కట్టడం అలవాటు చేసుకున్నారు.చీపురు కట్టకు మార్కెట్‌లో రూ.40 నుంచి రూ.50 వరకు ధర పలుకుతోంది. ఎకరానికి కనీసం 2వేల వరకు చీపురు కట్టలు తయారవుతాయి. దీంతో ప్రతి గిరిజన రైతు ఏడాదికి రూ.80 వేల నుంచి రూ.లక్ష వరకు సంపాదిస్తున్నాడు. కొంతమంది గిరిజన రైతులు నేరుగా విశాఖపట్నం,గాజువాక, విజయనగరం, రాజమండ్రి వంటి మైదాన ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఏటా ఏజెన్సీ అంతటా కొండచీపుర్ల అమ్మకాలు భారీగా జరుగుతాయి. ప్రస్తుతం మన్యం సంతల్లో వ్యాపారులంతా పోటాపోటీగా కొనుగోలు చేస్తుండటంతో చీపురు అమ్మకాల ద్వారా గిరిజన రైతులు మంచి ఆదాయం పొందుతున్నారు. అడవిలోకి వెళ్లి పుల్ల, పుల్ల ఏరుకుని ఇంటికి తెచ్చి చీపురు కట్టలుకట్టి సంతల్లో అమ్ముకునేవారు. దట్టమైన అడవుల్లో చీపురు పుల్లల సేకరణ గిరిబిడ్డలకు నిరంతర సవాలే. నిత్యం క్రూర మృగాలు, విషసర్పాలతో పోరాటమే. సేకరణ మరీ కష్టంగా మారుతుండటం, రోజురోజుకూ గిరాకీ పెరుగుతుండటంతో ఆ చీపురు మొక్కల్ని తమ సమీపంలోని కొండవాలుల్లో పెంచడం మొదలు పెట్టారు. అలా ప్రారంభమైన చీపుర్ల సాగు ప్రస్తుతం ఏజెన్సీలో సుమారు వెయ్యి ఎకరాల వరకు విస్తరించింది.

### చీపురు పంటతో మంచి ఆదాయం

కొండచీపురు పంట ద్వారా మా గ్రామంలోని అన్ని గిరిజన కుటుంబాలకు మంచి ఆదాయం లభిస్తోంది. మెట్ట,కొండపోడులో చీపురు సాగు చేస్తున్నాం.ఎకరం పంట ద్వారా సుమారు 2వేల వరకు చీపురు కట్టలు తయారు చేస్తాం. పంట సేకరణ, కట్టలు కట్టడం కష్టం తప్ప చీపురు సాగుకు ఎలాంటి పెట్టుబడి లేదు.

### మహిళలకు స్వయం ఉపాధి

చీపురుపంట సాగుతో సీజన్‌లో మహిళలకు స్వయం ఉపాధి లభిస్తోంది. సంక్రాంతి పండుగ దాటిన నాటి నుంచి మే నెల వరకు చీపురు కట్టలను సంతల్లో అమ్మకాలు జరుపుతాం, వీటి అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయంలో సగం మహిళలమే తీసుకుని ఆసొమ్ముతో పలు వస్తువులు కొనుక్కుంటాం.గత పదేళ్ల నుంచి కొండచీపురు పంటను సాగుచేసుకుంటున్నాం.చీపురు పంట ఆర్థికంగా ఏటా మా కుటుంబాలను ఆదుకుంటోంది.

# చారిత్రక దారి.. 300 ఏళ్ల మెట్లబావి

### మరమ్మతుల తర్వాత అందంగా మారిన మెట్లబావి లోపలి భాగం
### ఆ కాలంలోనే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మాణం
### చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెంలో వెలుగులోకి..
### తాగు, సాగు నీటికి వినియోగం..
### స్నానాలు చేసేందుకు ప్రత్యేక ఏర్పాటు
### విశ్రాంతితోపాటు దుస్తులు మార్చుకునేందుకు బావి మధ్యలో ప్రత్యేక గదులు



నాటి చారిత్రక కట్టడాలు నేటి తరానికి గొప్ప సంపద. గతాన్ని చూడని ఇప్పటి జనానికి అలనాటి నిర్మాణాలే సజీవ సాక్ష్యాలు. దశాబ్దాల కాలం నాటి నిర్మాణాలు చెక్కుచెదరకుండా ఇప్పటికీ పటిష్టంగానే ఉండటం అప్పటి సాంకేతికతకు నిదర్శనం. యంత్రాలు, ఇతర నిర్మాణ పనిముట్ల గురించి తెలియని సమయంలో కేవలం మానవుల తెలివితో చేపట్టిన నిర్మాణాలు నేటి సాంకేతికత కంటే చాలా పటిష్టంగా ఉన్నా యి. అలాంటి వారసత్వ సంపద ఎక్కడ ఉన్నా గుర్తించి రక్షించుకోవాల్సిన అవసరం ఉంది.

### రాజధానికి 52 కి.మీ. దూరంలో..

హైదరాబాద్‌కు సరిగ్గా 52 కి.మీ. దూరంలో 65వ నెంబరు జాతీయ రహదారిపై విజయవాడ మార్గంలో యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామం ఉంది. ఈ గ్రామంలో జాతీయ రహదారి వెంట ప్రస్తుతం ఉన్న సాయిబాబా దేవాలయాన్ని గతంలో గోసాయిమఠంగా పిలిచేవారు. దశాబ్దాల కిందట ఈ మఠాన్ని అక్కడ ఏర్పాటు చేశారు. దేవాలయం వెనుక భాగాన దిగుడుబావి (మెట్లబావి) ఉంది. ఆ దిగుడు బావిని 300 ఏళ్ల కిందట అప్పటి రాజులు నిర్మించారు. ఎంతో గొప్ప సాంకేతికతతో నిర్మించిన ఈ బావి ఇప్పటికీ చెక్కు చెదరలేదు. దశాబ్దాలుగా నిరుపయోగంగా ఉండటంతో కొంత మేరకు నిర్మాణాలు దెబ్బతిన్నాయే తప్పిస్తే మిగతా కట్టడాలన్నీ యథావిధిగా ఉన్నాయి.

### రాజుల కాలంలో దిగుడుబావి నిర్మాణం

దిగుడుబావి (మెట్లబావి) గొప్ప చరిత్ర కలిగి ఉంది. అప్పట్లో ఈ ప్రాంతాన్ని పరిపాలించిన రాజులు ఇక్కడ విశ్రాంత మందిరాన్ని నిర్మించుకున్నారని, ఆ విశ్రాంత మందిరానికి అనుసంధానంగా అన్ని రకాల సౌకర్యాలతో ఈ దిగుడుబావిని నిర్మించి ఉంటారని స్థానికులు చెబుతున్నారు. దిగుడుబావి పరిసరాల్లోని రాజు భూములు కాలక్రమేణా స్థానికులకు వచ్చాయి.

### పూర్తిగా రాళ్లతోనే..

ఈ దిగుడుబావిని పూర్తిగా రాళ్లతోనే నిర్మించారు. తూర్పున 6 అడుగుల వెడల్పు, దిగువకు 20 అడుగులు, ఉత్తరంలో 10 అడుగుల వెడల్పు ప్రకారం మొత్తంగా దిగువకు 60 అడుగుల మేర మెట్లు ఏర్పాటు చేశారు. మెట్ల మార్గాన్ని గ్రానైట్ రాళ్లతో అందంగా తీర్చిదిద్దారు. 30 అడుగుల వెడల్పు, 60 అడుగుల పొడవు, 80 అడుగుల లోతుతో ఈ బావిని నిర్మించారు. భూమి నుంచి 25 అడుగుల దిగువన బావిలో ప్రత్యేకంగా ఆర్చీలతో మూడు గదులు ఏర్పాటు చేశారు. బావిలో స్నానాలు చేశాక దుస్తులు మార్చుకునేందుకు ఈ గదులను నిర్మించారు. ఆ గదులు ప్రత్యేకంగా మహిళలు (నాటి రాణులు) వినియోగించేవిగా తెలుస్తోంది. పొలాలకు సాగునీరు, స్థానిక ప్రజానీకానికి తాగు నీరు అందించడంతో పాటు ప్రజలు స్నానాలు చేసేందుకు అనువుగా బావిని నిర్మించారు.

### గోసాయి మఠంగా ప్రత్యేక గుర్తింపు

చౌటుప్పల్ పట్టణ కేంద్రానికి తూర్పున 2 కిలోమీటర్ల దూరంలో ఉన్న లింగోజిగూడెం గ్రామం ఒకప్పుడు గోసాయిమఠంగానే గుర్తింపు పొందింది. కొన్నేళ్ల కిందట గోసాయిదొర అనే వ్యక్తి హైదరాబాద్%-%విజయవాడ 65వ నంబర్ జాతీయ రహదారికి ఆనుకొని ప్రస్తుతం సాయిబాబా దేవాలయం ప్రాంతంలో మఠాన్ని ఏర్పాటు చేశాడు. పలు ప్రాంతాలకు ప్రయాణాలు చేసే బాటసారులు అలసిపోయిన సందర్భాల్లో విశ్రాంతి తీసుకోవడంతోపాటు అక్కడే విడిది చేసేందుకు అనువుగా అందులో వసతులు ఉండేవని స్థానికులు గుర్తుచేస్తున్నారు. అప్పట్లో ఆర్టీసీ బస్సులు కూడా గోసాయిమఠం స్టేజీ అంటేనే ఆగేవంటే ఎంత ప్రాముఖ్యత ఉందో అర్థం చేసుకోవచ్చు. ఆలయానికి ప్రస్తుతం రెండు ఎకరాలకుపైగా స్థలం అందుబాటులో ఉంది.

### మెట్లబావి పరిరక్షణకు ముందుకొచ్చిన హెచ్ఎండీఏ

శతాబ్దాల కాలంనాటి మెట్లబావి గురించి సాక్షి దినపత్రిక వెలుగులోకి తెచ్చింది. అందుకు సంబంధించి 2022, ఫిబ్రవరి 14న ప్రత్యేకమైన కథనాన్ని ప్రచురించింది. ఆ కథనానికి అప్పటి మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అరవింద్‌కుమార్ స్పందించారు. వెంటనే మెట్లబావి విషయాన్ని తెలుసుకుని మరమ్మతులు చేయాలని హెచ్ఎండీఏ అధికారులను ఆదేశించారు. అందుకోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించారు. అలా ఈ మెట్లబావిని సుందరీకరించారు. అనంతరం ఏప్రిల్ 14న దీన్ని ప్రారంభించారు. అప్పటి నుంచి ఆ మెట్లబావి బాధ్యతలు హెచ్ఎండీఏ చూసుకుంటోంది. అయితే ఆ ప్రాంతాన్ని మరింతగా అభివృద్ధి చేయడం ద్వారా పర్యాటక ప్రాంతంగా మార్చాలని ప్రజలు కోరుతున్నారు.

### కేంద్రమంత్రుల దృష్టికి తీసుకెళ్తాం

పురాతన మెట్లబావి అభివృద్ధి అంశాన్ని కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కుమార్ దృష్టికి తీసుకెళ్తాం. పర్యాటక ప్రాంతంగా మారితే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. పురాతన కట్టడాలను సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. మూడొందల ఏళ్ల కిందట నిర్మించిన మెట్లబావి మా గ్రామంలో ఉండటం మాకెంతో గర్వకారణం. ప్రభుత్వం, మున్సిపల్ శాఖ నిరంతరం పర్యవేక్షించాలి.

# ఆత్మావలోకనం అవసరం

విశ్వసనీయతను కాపాడుకునే విషయంలో, విలువలు పాటించే అంశంలో పట్టింపు ఉన్నట్టు కనబడకపోతే వ్యక్తులైనా, వ్యవస్థలైనా విమర్శలపాలు కాకతప్పదు. తన రిటైర్మెంట్‌కు ఒక రోజు ముందు సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఎన్నికల సంఘం(ఈసీ) చీఫ్ రాజీవ్ కుమార్ తమపై వస్తున్న విమర్శలకూ, ఆరోపణలకూ ఆందోళన వ్యక్తంచేశారు. ఎన్నికల్లో ఓడిన వారు ఫలితాలను జీర్ణించుకోలేక ఇష్టానుసారం మాట్లాడుతున్నారన్నది ఆయన అభిప్రాయం. దీనికి మూలం ఎక్కడుందో, తామెంత వరకూ బాధ్యులో ఒక్కసారి ఆత్మావలోకనం చేసుకునివుంటే సమస్య మొత్తం ఆయనకే అర్థమయ్యేది. ఈసీకి ఇప్పటికీ ఏదోమేర విశ్వసనీయత ఉందంటే అది మాజీ సీఈసీ టీఎన్ శేషన్ పెట్టిన భిక్ష. అంతకుముందు ఈసీ ఉనికి పెద్దగా తెలిసేది కాదు. అది రాజ్యాంగ సంస్థ అనీ, దానికి విస్తృతాధికారాలు ఉంటాయనీ ఎవరూ అనుకోలేదు. శేషన్ తీరు నియంతను పోలివుంటుందని, తానే సర్వంసహాధికారినన్నట్టు ప్రవర్తిస్తారని ఆరోపణలొచ్చిన మాట వాస్తవమే అయినా ఎన్నికలను నిష్పాక్షికంగా నిర్వహించటంలో, అవసరమైతే ఎన్నికలను రద్దు చేయటం వంటి కఠిన చర్యలకు వెనకాడకపోవటంలో ఆయనకెవరూ సాటిరారు. అనంతరం వచ్చిన సీఈసీల్లో అతి కొద్దిమంది మాత్రమే శేషన్ దరిదాపుల్లోకొచ్చే ప్రయత్నం చేశారు. గత కొన్నేళ్లుగా అసలు ఆ ఊసే లేకుండా కాలక్షేపం చేసినవారే అధికం. శేషన్ నెలకొల్పిన ప్రమాణాలను అందుకోకపోతే పోయారు... కనీసం ఆ సంస్థ ఔన్నత్యాన్ని దిగజార్చకపోతే బాగుండునని కోరు కోవటం కూడా అత్యాశేనన్న చందంగా పరిస్థితి మారింది. దాని స్వతంత్రత, తటస్థత, విశ్వస నీయత ప్రశ్నార్థకమయ్యే రోజులొచ్చాయి. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించటానికి రాజ్యాంగం సృష్టించిన సంస్థ ఈసీ. అది తనకు ఎదురయ్యే అనుభవాలతో తన అధికారాలను పునర్నిర్వచించుకునే సంప్రదాయాన్ని కొనసాగిస్తే, దానిద్వారా రాజ్యాంగం ఆశించిన ఉద్దేశాలు నెరవేరేవి. ఈసీ ఏక సభ్య సంఘంగా మొదలై త్రిసభ్య సంఘమైంది. కానీ ఉన్న అధికారాలనే సక్రమంగా వినియోగించుకోలేని అశక్తతకు లోబడుతుండటం చేదు వాస్తవం. రాజ్యాంగం ఈసీకి స్వతంత్ర ప్రతిపత్తి ఇచ్చినా దాన్ని వినియోగించుకోవటంలో ఆసక్తి కనబరుస్తున్న దాఖలా లేదు. పార్టీలను నమోదు చేసుకునే అధికారం 1951 నాటి ప్రజాప్రాతినిధ్య చట్టం ఈసీకి ఇస్తోంది. ఆ నమోదును రద్దు చేసే లేదా ఆ పార్టీనే రద్దుచేసే అధికారం మాత్రం లేదు. మరింత స్వతంత్రంగా, మరింత దృఢ సంకల్పంతో వ్యవహరించమని వేర్వేరు తీర్పుల్లో సుప్రీంకోర్టు చేసిన సూచనలకు అనుగుణంగా ఈసీ వ్యవహరించివుంటే పరిస్థితి వేరేలా ఉండేదేమో! గెలిచిన పార్టీలకు ఆరోపణలు చేసే అవసరం తలెత్తదు. అంతటి త్యాగధనులు కూడా ఎవరూ లేరు. కానీ మాజీ సీఈసీ ఎస్‌వై ఖురేషీ చేసిన ఆరోపణల మాటేమిటి? వాటినీ కొట్టిపారేస్తారా? కనీసం ఆయన వ్యాఖ్యలపైన స్పందించలేని అచేతన స్థితికి ఈసీ చేరుకోవటాన్ని రాజీవ్ ఏరకంగా సమర్థించుకోగలరు? రోజులు గడిస్తే తప్పులు సమసిపోతాయా? ఇంత అమాయకత్వాన్ని నటిస్తున్న రాజీవ్ నిరుడు మేలో ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఎన్నికల తంతుపై వచ్చిన విమర్శలకు ఈ ఎనిమిది నెలల్లో ఒక్కసారైనా జవాబిచ్చారా? పోలింగ్ జరిగినరోజు రాత్రి 8 గంటలకు వోటింగ్ శాతాన్ని 68.12 అని ప్రకటించి, మరో మూడు గంటలు గడిచాక దాన్ని ఏకంగా 76.50 శాతమని చెప్పటం, మరో నాలుగు రోజులకు మళ్లీ గొంతు సవరించుకుని 80.66గా మార్చటంలోని మర్మమేమిటి? ఈ పెంపు ఏకంగా 12.5 శాతం. దాన్ని అంకెల్లోకి మారిస్తే 49 లక్షలు! ఈ మాయా జాలం ఏమిటో, కొత్తగా పుట్టుకొచ్చిన ఈ 49 లక్షలమంది కథాకమామీషు ఏమిటో చెప్పాల్సిన బాధ్యత ఆయనకు ఉండనవసరం లేదా? తమకై తాము ప్రజలను అయోమయంలోకి నెట్టి, తప్పుదోవ పట్టించే ప్రకటనలు చేసి రాజకీయపక్షాలపై బండరాళ్లు వేయటం ఏ రకమైన నీతి? మహారాష్ట్ర ఎన్నికలు సైతం ఈ బాణీలోనే సాగాయి. పోలింగ్ ముగిసిన సాయంత్రం 58.2 శాతం (6,30,85,732) మంది ఓటర్లు ఓటుహక్కు వినియోగించుకున్నారని చెప్పిన ఎన్నికల సంఘమే రాత్రికల్లా 65.02 శాతమని మార్చింది. కౌంటింగ్‌కు ముందు అది కాస్తా 66.05 శాతానికి పెరిగింది. అంటే వోటింగ్‌లో 7.83 శాతం పెరుగుదల. అంకెల్లో చూస్తే స్థూలంగా 76 లక్షలు. ఇలాంటి దుఃస్థితి అఘోరించినప్పుడు సందేహాలు రావా? ఆరోపణలు వెల్లువెత్తవా? రాజీవ్ మీడియా సమావేశం రోజునే ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, లోక్ సభలో విపక్ష నేత రాహుల్ గాంధీలతో కూడిన కమిటీ కొత్త ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ)గా జ్ఞానేశ్ కుమార్‌ను ఎంపిక చేసింది. ఇది సరికాదంటూ విపక్ష నేత రాహుల్‌గాంధీ అసమ్మతి నోట్ అందజేశారు. ఇలా వివాదాస్పద ఎంపికలోనే సమస్యకు బీజం ఉంటుందని, అటుపై ఈసీ నడతను నిశితంగా పరిశీలించటం మొదలవుతుందని రాజీవ్ గుర్తిస్తే మంచిది. 2019 లోక్‌సభ ఎన్నికల సమయంలో ఈసీ విశ్వసనీయత ప్రశ్నార్థకమవుతున్నదని ఖురేషీ విమర్శిస్తే ఇదే రాజీవ్ నొచ్చుకుని 'ఎంతమంది సీఈసీలు ప్రవర్తనా నియమావళికి సంబంధించిన ఫిర్యాదులు అందుకున్నారో, వాటి ఆధారంగా ఎందరిపై చర్య తీసుకున్నారో మేం ఆరా తీశాం' అని గంభీరంగా ప్రకటించారు. అదేమిటో బయటపెట్టాలని ఖురేషీ సవాలు చేస్తే ఈ ఆరేళ్లుగా మౌనమే సమాధానమైంది. ఎన్నికల సంఘం బాధ్యతాయుతంగా వ్యవహరించటం లేదని చెప్పటానికి ఇది చాలదా?

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com